TGTEL/26/A6780

# స్పందన

తెలుగు దినపత్రిక

రెండు తెలుగు రాష్ట్రలలో ప్రజా సమస్యలపై పోరాడుటకు, అవినీతి అధికారుల ద్రోహాలను బయలు పరుచుటకు జర్నలిజంలో అడుగు పెట్టాలి అనుకుంటున్నారా అయితే స్పందన తెలుగు దినపత్రిక లో చేరండి వివరాలకు సంప్రదించండి:
9440657806,9440697806

సంపుటి : 1 సంచిక : 11 ఆదివారం 30-08-2026 ఎడిటర్ : ఎండి నజీర్ అహ్మద్ : పేజీలు : 8 వెల : 3/-





# నీటీపై ప్రత్యేక ప్రభుత్వం దృష్టి

హైదరాబాద్, ఆగస్టు 30 (స్పందన)

తుంగభద్ర డ్యామ్, నది ప్రవాహం నుంచి తెలంగాణకు రావాల్సిన నికర వాటా జలాల వినియోగానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తుంగభద్ర ప్రాజెక్టు, రాజోలిబండ డైవర్షన్ స్కీం (ఆర్డీఎస్), అంతర్రాష్ట్ర జల వివాదాలపై జలసౌధలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన ఈ మేరకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. తుంగభద్ర నుంచి తెలంగాణకు హక్కుగా 15.9 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా ప్రస్తుతం అయిదు నుంచి ఆరు టీఎంసీలకు మించి అందడం లేదని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్డీఎస్ పరిధిలో జోగులాంబ గద్వాల జిల్లాలోని 75 గ్రామాల్లో సుమారు 83,987 ఎకరాల ఆయకట్టుకు నీరు అందాల్సి ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో నీటి లభ్యత లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు భాగస్వాములుగా ఉన్న నేపథ్యంలో కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో తుంగభద్ర బోర్డును మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మూడు రాష్ట్రాల మధ్య సమన్వయం పెంచి నీటి వినియోగం సమర్థవంతంగా జరిగేలా కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ఆర్డీఎస్ ఆనకట్ట భద్రతపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఆనకట్ట ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని, భద్రతా పరమైన పనులను అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆర్డీఎస్ ఆధునికీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రూ.59 కోట్లు డిపాజిట్ చేసినప్పటికీ ప్యాకేజీ-1, ప్యాకేజీ-2 పనులు ఇంకా ప్రారంభం కాలేదని అధికారులు వివరించారు. ఆర్డీఎస్ వద్ద తెలంగాణ వైపు భారీగా పూడిక పేరుకుపోవడం వల్ల నీటి మళ్లింపు ఆశించిన స్థాయిలో జరగడం లేదని ఇంజనీర్లు తెలిపారు. 2004లో నిపుణుల కమిటీ చేసిన పూడికతీత, ఇతర సాంకేతిక సిఫారసులు ఇప్పటికీ అమలుకాలేదని సమావేశంలో చర్చించారు. పూడిక తొలగింపు పనులను వెంటనే చేపట్టాలని, ఇందుకు కర్ణాటక సహకారం కూడా కోరాలని నిర్ణయించారు.తుంగభద్ర ఎత్తిపోతల పథకం ద్వారా సాధ్యమైనంత ఎక్కువ నీటిని వినియోగించుకునే మార్గాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారు లను ఆదేశించారు. తుమ్మిళ్ల ప్రాజెక్టుకు కీలకమైన మల్లమ్మకుంట బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచి పనులను వేగవంతం చేయాలని సూచించా రు. సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ వాటా నీటి వినియోగంపై ఉన్నతస్థాయి సమీక్ష
ఆర్డీఎస్ ఆధునికీకరణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయం
జోగులాంబ గద్వాల జిల్లాకు నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి : సీఎం రేవంత్ రెడ్డి



# ఇల్లందు సమస్యలు మంత్రి దృష్టి

- మంత్రి కోమటిరెడ్డిని కలిసిన గుమ్మడి నర్సయ్య
- ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు
- అధికారులతో చర్చించి పరిష్కారాలపై ఆదేశాలు

హైదరాబాద్, ఆగస్టు 30 (స్పందన)

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇల్లందు ప్రాంతానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రజా అవసరాలకు సంబంధించిన అంశాలను గుమ్మడి నర్సయ్య వివరించారు. స్థానికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారా నికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.సమస్యలను ఓపికగా విన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వాటిపై సానుకూలంగా స్పందించారు. ప్రజలకు ఉపయోగపడే అంశాల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించి కార్యాచరణ రూపొందించాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించేందు కు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రజాప్రతినిధులు సూచించే సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు ప్రతి ప్రాంతానికి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇల్లందు ప్రాంత అభివృద్ధికి సంబంధించిన అంశాలపై త్వరలోనే సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు సమాచారం.

# అన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో రూ.1.22కోట్ల మోసం

హైదరాబాద్, ఆగస్టు 30 (స్పందన)

ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడుల పేరుతో భారీ సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఆరుగురు సభ్యుల ముఠాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠా వలలో చిక్కుకున్న ఓ వ్యక్తి రూ.1.22 కోట్లు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల్లో ఐదుగురు మహారాష్ట్రకు చెందినవారు కాగా, ఒకరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఉన్నారు. పోలీసుల వివరాల ప్రకారం, హైదరాబాద్‌కు చెందిన బాధితుడిని ఈ ఏడాది జనవరిలో "282 బార్క్లేస్ ఇండియా హై క్వాలిటీ స్టాక్ ట్రేడింగ్ రీసెర్చ్ గ్రూప్" పేరుతో నిర్వహిస్తున్న వాట్సాప్ గ్రూప్‌లో చేర్చారు. అధిక లాభాలు, ప్రత్యేక ఐపీఓ కేటాయింపులు వస్తాయని నమ్మించి నకిలీ పెట్టుబడి వేదికల ద్వారా డబ్బులు పెట్టుబడి పెట్టేలా ప్రలోభపెట్టారు.మొదట బాధితుడి విశ్వాసం పొందేందుకు రూ.1.05 లక్షలను విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో నమ్మకం పెంచుకున్న బాధితుడు 19 విడతల్లో మొత్తం రూ.1,22,18,029 పెట్టుబడి పెట్టాడు. అనంతరం అతని ఖాతాలో రూ.15.69 కోట్ల లాభం వచ్చినట్లు నకిలీ వివరాలు చూపించి మరింత డబ్బు చెల్లించాలని ఒత్తిడి తెచ్చారు. ఐపీఓ షేర్ల కేటాయింపు పేరుతో మరో రూ.35 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేయడంతో బాధితుడికి అనుమానం వచ్చి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు మోసం వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.దర్యాప్తులో నిందితులు మ్యూల్ బ్యాంక్ ఖాతాలను ఉపయోగించి నిధుల బదిలీలు జరిపినట్లు తేలింది. పలు కంపెనీల పేర్లతో అధిక విలువ గల కరెంట్ ఖాతాలు తెరిచి, వాటి ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలను ఇతరులకు అందజేస్తూ కమీషన్లు పొందినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఖాతాల ద్వారా దేశవ్యాప్తంగా అనేక సైబర్ మోసాల లావాదేవీలు జరిగినట్లు విచారణలో వెల్లడైంది. సైబర్ నేరాల నిరోధానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా వచ్చే పెట్టుబడి ఆఫర్లను గుడ్డిగా నమ్మవద్దని హెచ్చరించారు. అధిక లాభాలు, తక్కువ సమయంలో భారీ ఆదాయం వస్తుందనే హామీలతో వచ్చే పెట్టుబడి ప్రతిపాదనల విషయంలో జాగ్రత్తగా




# మహిళ సాధికారతకు సమిష్టి కృషి అవసరం

హైదరాబాద్, ఆగస్టు 30 (స్పందన)

మహిళల సాధికారత కోసం ప్రభుత్వం, కుటుంబం, సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన వెటా ఇండియా మహిళా సాధికారత కార్యక్రమంలో పాల్గొని ఆమె ప్రసంగించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మహిళలు ఎంత ప్రతిభ కనబరిచినా, ఎంత కష్టపడ్డా సమాజంలో అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉద్యోగాలు, పదోన్నతులు, నాయకత్వ స్థానా ల్లో మహిళలకు సమాన అవకాశాలు లభించడం లేదని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న వివక్షను తొలగించేందుకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు తమ లక్ష్యాలను నిర్దేశించుకున్న తర్వాత వెనక్కి తగ్గకుండా ముందుకు సాగాలని ఆమె సూచించారు. విజయాన్ని సాధించాలంటే ఆత్మవిశ్వాసం, పట్టుదల ఎంతో ముఖ్యమని చెప్పారు. మహిళలు ఉద్యోగాలు చేయడమే కాకుండా ఇతరులకు ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తు చేసిన కవిత, అయినప్పటికీ ఆ పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ కావడం లేదని అన్నారు. దీనికి కుటుంబాలు, సమాజం నుంచి తగిన ప్రోత్సాహం లేకపోవడమే కారణమని అభిప్రాయపడ్డారు.రాజకీయాలు, న్యాయరంగం, పరిపాలన సహా అనేక రంగాల్లో మహి ళల ప్రాతినిధ్యం ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలు ప్రతిభ చూపు తున్నప్పటికీ ఉన్నత స్థాయిలకు చేరుకునే అవకాశాలు పరిమితంగానే ఉన్నాయని చెప్పారు. సమాన అవకాశాలు కల్పించకుండా మహిళా



# గవర్నర్‌ను కలిసిన మంత్రి అడ్లూరి

హైదరాబాద్, జూన్ ఆగస్టు 30 (స్పందన)

రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు మరియు వృద్ధుల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలపై మంత్రి గవర్నర్‌కు వివరించినట్లు తెలిసింది. వివిధ సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం.సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి మంత్రి వివరించారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. దివ్యాంగులు, వృద్ధుల సాధికారత కోసం చేపడుతున్న చర్యలు, సంక్షేమ పథకాల విస్తరణ, సేవల మెరుగుదలపై కూడా గవర్నర్‌కు వివరాలు అందించినట్లు సమాచారం. సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా రాష్ట్ర సంక్షేమ కార్యక్రమాలపై ఆసక్తి కనబరిచి పలు అంశాలపై ఆరా తీసినట్లు తెలిసింది. ప్రజలకు చేరువయ్యేలా సంక్షేమ పథకాలను అమలు చేయాలని సూచించినట్లు సమాచారం. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగింది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన పలు



## వార్డుల సమగ్ర అభివృద్ధికి కృషి

-మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్

నర్సాపూర్, జూన్ 24 ( మంజీర న్యూస్ ):

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్ అన్నారు. బుధవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1,2 వార్డులలో మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ కౌన్సిలర్లు నరసమ్మ, సుధీర్ గౌడ్ లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయ పునః ప్రతిష్టకు రూ.1,01,116ల విరాళం



నంగునూరు, జూన్24, మంజీర న్యూస్ :

నంగునూరులోని భక్తాంజనేయ దేవాలయ పునః ప్రతిష్ట కార్యక్రమానికి నంగునూరుకు చెందిన మంగు రాధాకిషన్ రావు రూ. 1,01,116ల విరాళం అందించారు. ఈ మేరకు మంగు రాధాకిషన్ రావు తన కుమారుడు లలితా ప్రసాద రావుతో కలిసి బుధవారం దేవాలయ పునః ప్రతిష్ఠా కమిటీ సభ్యులు వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, పప్పు రాజు, గోనేపల్లి శివ గౌడ్, రేకులపల్లి వెంకటరెడ్డి, గుడిచంద్రారెడ్డి, వల్లపుపురెడ్డి రామచంద్రారెడ్డి, తదితరులకు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా మంగు రాధా కిషన్ రావు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 27వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్న పునః ప్రతిష్ట కార్యక్రమాల నిర్వహణకు తమవంతుగా రూ. 1,01,116ల విరాళాన్ని అందించినట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధి, పునః ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా జరగాలని ఆకాంక్షించారు. విరాళాన్ని స్వీకరించిన ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మంగు రాధాకిషన్ రావు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తుల సహకారంతో ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పునఃప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, యాగాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు



– సీఐ రామకృష్ణ గౌడ్.

జమ్మికుంట పట్టణ ప్రతినిధి, జూన్24, మంజీరన్యూస్:

మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ తెలిపారు.వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్సీ, పొల్యూషన్ సర్టిఫికెట్ తదితర పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు.సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై కూడా మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.ప్రజల భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాలను నివారించాలని పట్టణ సీఐ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సిఐ వెంట ఎస్సై రవి, ఏఎస్ఐ సంపత్ పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గీతంలో సీనియర్ రీసెర్చ్ ఫెలో అవకాశం

- జూలై 10లోగా దరఖాస్తు చేసుకోవాలి, 14న ఇంటర్వ్యూలు

పటాన్ చెరు, జూన్ 24, మంజీరాన్యూస్:

భారత ప్రభుత్వ అనుసంధాన్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) నిధులు సమకూర్చే ప్రాజెక్టు కింద, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్) పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, ఫార్మాస్యూటిక్స్ విభాగానికి చెందిన డాక్టర్ భబానీ శంకర్ సతపతి నేతృత్వంలోని 'నిరోధక యోని బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా స్థానికీకరించిన లక్షిత విధానంగా క్లిండామైసిన్ నానోపార్టికల్స్‌తో అనుసంధానించిన కైటోసాన్–సియాలిల్ లాక్టోస్ జెల్ స్కాఫోల్డ్: ప్రీ–క్లినికల్ సమర్థత ధ్రువీకరణ' అనే పరిశోధన ప్రాజెక్టు కింద ఈ పోస్టు అందుబాటులో ఉందని తెలియజేశారు. ఫార్మాస్యూటిక్స్ లేదా ఫార్మకాలజీలో ఎం.ఫార్మ్ డిగ్రీతో పాటు తొలి శ్రేణిలో ఉత్తీర్ణత, బలమైన అకడమిక్ రికార్డు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. పాలిమెరిక్ లేదా లిపిడ్ నానోడ్రగ్ క్యారియర్ ఫార్ము లేషన్ అభివృద్ధి, జంతువుల నిర్వహణ, యాంటీమైక్రోబయల్ పరీక్ష, విశ్లేషణాత్మక పరికర సాంకేతికతలు, ఇండెక్స్ జర్నల్స్‌లో సంబంధిత ప్రచురణలలో పరిశోధన అనుభవం ఉన్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ నియామకం తాత్కాలికమైనదని, ప్రారంభంలో ఒక ఏడాది ఉంటుందని పేర్కొన్నారు. సంతృప్తికరమైన పనితీరు ఆధారంగా మూడేళ్ల వరకు పొడిగించవచ్చున్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.42 వేల ఫెలోషిప్ తో పాటు వర్తించే ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) కూడా లభిస్తుందని తెలిపారు. దరఖాస్తు తేదీ నాటికి గరిష్ట వయో పరిమితి 28 సంవత్సరాలు ఉండాలని, భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ తాజా సీవీ, మార్కుల ధ్రువీకరణ పత్రాలు, జీపీఏటీ/ఎన్ఈటీ అర్హత ధృవీకరణ పత్రం (ఉంటేనే), స్వీయ ప్రచురిత ప్రతాలు (ఏవైనా ఉంటే).. అన్నింటినీ కలిపి ఒకే పీడీఎఫ్ ఫైలుగా bsatapat@gitam.eduకు ఈమెయిల్ చేయాలన్నారు. దాని సబ్జెక్ట్ లైన్లో »»Application for SRF Position under ANRF Projectμμ అని పేర్కొన్నాలని స్పష్టీకరించారు. దరఖాస్తులను జూలై 10 వ తేదీలోగా సమర్పించాలని, జూలై 14న ఇంటర్వ్యూలు జరిగే అవకాశం ఉందన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు మాత్రమే ఈమెయిల్ సమాచారం పంపుతామని తెలిపారు.

# కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు

- న్యూలాండ్ పరిశ్రమ సహకారంతో భవన నిర్మాణం
- 60.50 లక్షల సిఎస్ఆర్ నిధులతో పాఠశాల భవనాన్ని ప్రారంభం
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

జిన్నారం, జూన్ 24 (మంజీర న్యూస్):

విద్యార్థి దశలో కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని పటాన్ చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని శివనగర్ గ్రామంలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా 60.50లక్షల రూపాయలతో వ్యయంతో నిర్మించిన పాఠశాల భవనాన్ని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవిద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలతో విద్యాబోధన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆయన సూచించారు. న్యూలాండ్ పరిశ్రమ ప్రతినిధి డి.వి.రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యా ప్రమాణాలు అందించేందుకు న్యూలాండ్ సంస్థ ఒక ప్రోగ్రాం డిజైన్ చేసిందన్నారు. దానివల్ల విద్యార్థులకు సంస్థ ప్రతినిధులతో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ ప్రాజెక్టును జిన్నారం గుమ్మడిదల మండలాలలో ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్,జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ ఛైర్మన్ ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు, స్థానిక ఎస్సై తిరుపతి, న్యూ ల్యాండ్ పరిశ్రమ సిఎస్ఆర్ డిప్యూటీ మేనేజర్ యాదగిరి, నాయకులు వెంకటేష్ గౌడ్, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.









## జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి కుటుంబాన్ని పరామర్శ



జమ్మికుంట ప్రతినిధి,జూన్24, మంజీరన్యూస్:

తెలంగాణ పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి తల్లి తిరుపతమ్మ ఇటీవల మరణించిన నేపథ్యంలో, బుధవారం మాచనపల్లి గ్రామానికి వెళ్లిన సిపిఐ నాయకులు ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సదానందం, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గజ్జి ఐలయ్య, మాధరపు రత్నాకర్ గౌడ్ తదితరులున్నారు.తిరుపతమ్మ ఆత్మకుశాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్నితట్టుకునేధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

"డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే మన అందరి బాధ్యత" అని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు.

# దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలు



– పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

జిన్నారం, జూన్ 24, మంజీర న్యూస్ :

దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం డివిజన్ పరిధిలోని వైయస్సార్ కాలనీలో నూతనంగా నిర్మించిన చిత్తారమ్మ దేవాలయంలో బుధవారం నిర్వహించిన విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమానికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సమృద్ధులతో జీవించాలని ఆకాంక్షించారు. దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి, సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు హను మంత్ రెడ్డి, చంద్రారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ ధర్మ కర్తలు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ





-బాధితురాలికి మొబైల్ ఫోన్ అందజేసిన పోలీసులు...

మల్హార్, జూన్24, మంజీర న్యూస్:

మలహర్రావు మండలంలోని శభాష్‌నగర్ కు చెందిన బీట్ ఆఫీసర్ సీహెచ్ అనూష తన మొబైల్ ఫోన్‌ను రెండు రోజుల క్రితం మార్గ మధ్యంలో పోగొట్టుకున్నారు. దీనిపై ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేంద్ర ప్రభుత్వ సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో మొబైల్ ఫోన్‌ను ట్రాక్ చేసి గుర్తించారు. అనంతరం ఫోన్‌ను రికవరీ చేసి గురువారం బాధితురాలైన అనూషకు అందజేశారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైనా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి బాధితులకు తిరిగి అందించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.మండల ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న సందర్భాల్లో ఆలస్యం చేయకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

# వేములవాడ గోశాలలో రైతులకు కోడెల పంపిణీ

- 100 మంది రైతులకు కోడెల అందజేత
- వ్యవసాయానికే కోడెలను ఉపయోగించాలి.. దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా,జూన్ 24, మంజీర న్యూస్:



వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ గోశాలలో బుధవారం రైతులకు కోడెల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, రాజన్న ఆలయ ఈవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుతో కలిసి ఆయన రైతులకు కోడెలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, భక్తులు స్వామి వారికి భక్తిశ్రద్ధలతో సమర్పించిన నిజ కోడెలను రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కోడె మొక్కులు చెల్లించే విశిష్టమైన సంస్కృతి ఒక్క వేములవాడ రాజన్న సన్నిధిలోనే ఉందని ఆయన కొనియాడారు. గోశాలలో ఉన్న కోడెల కోసం ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన రైతులను గుర్తించి, నేడు 100 మందికి వీటిని అందజేశామని చెప్పారు. భవిష్యత్తులో ఇతర జిల్లాల రైతులకు కూడా కోడెలను పంపిణీ చేస్తామని వెల్లడించారు.రైతులు తమకు అందిన కోడెలను కేవలం వ్యవసాయ పనులకు మాత్రమే ఉపయోగించాలని, వాటిని జాగ్రత్తగా సంరక్షిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. ఒకవేళ ఎవరైనా ఈ కోడెలను దుర్వినియోగం చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోశాల అభివృద్ధి కోసం మర్రిపల్లిలో 40 ఎకరాల భూమిని కేటాయించామని, త్వరలోనే అక్కడ అధునాతన పద్ధతిలో సరికొత్త గోశాల నిర్మాణం చేపడ తామని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని
# విజయవంతం చేయాలి

-డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్....

భూపాలపల్లి,జూన్24, మంజీరన్యూస్ :



ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో ఇమ్మ్యునైజేషన్ కార్యక్ర మాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ మధుసూదన్ పిలుపునిచ్చారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పో లియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల మొత్తం 34,728 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 296 పోలియో బూత్‌లు ఏర్పాటు చేయడంతో పాటు 14 మొబైల్ టీమ్‌లు, 14 ట్రాన్సిట్ టీమ్‌లను నియమించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వ హణకు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్యులు తదితరులు కలిపి మొత్తం 1,184 మంది సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు తెలిపా రు.అదేవిధంగా జిల్లాలో 25 హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి, అక్కడ 137 మంది చిన్నారులను నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా తల్లిదండ్రులు సహకరించాలని, ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్ కోరారు.

# సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య



- ఎంఈఓ భీంసింగ్

మునిపల్లి,జూలై24,మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని మక్తక్యాసారం ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు గ్రామానికి చెందిన శ్రీనివాస్ కుమారులైన అరుణ్, మాళవి క సహకారంతో అందించిన నోట్ బుక్స్ లను ఎంఈఓ భీంసింగ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అందుకు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచిం చారు. పాఠశాల అభివృద్ధి కోసం శ్రీనివాస్ కుటుంబం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సం తోషి కుమారి, గ్రామ సర్పంచ్ శివలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వీరే శం, గ్రామస్తులు శేఖర్ పటేల్, సీఆర్పీ విఠల్, ఎంఐఎస్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతానికి
# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- 84,301 మంది చిన్నారులకు పోలియో చుక్కల లక్ష్యం
- టీబీ బాధితులకు రూ.2.52 లక్షల పోషకాహార ఆర్థిక సాయం

హనుమకొండ, జూన్ 24, మంజీరన్యూస్:

ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజ యవంతం చేసేందుకు వైద్యాధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయా లని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.డి. రామ్‌కుమార్ ఆదేశించారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్ప ని సరిగా పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన జిల్లా స్థాయి సమ న్వయ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖలు, ఐఎంఏ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలకు కార్యక్రమంపై మార్గదర్శకాలు అందించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆయా శాఖలతో సమన్వ యం చేసుకుంటూ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం జూమ్ వేదికగా వైద్యాధికారులు, సూపర్వైజర్లతో పీహెచ్‌సీ వారీగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలో మొత్తం 84,301 మంది ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయాల్సి ఉందని తెలిపారు. ముఖ్యంగా పట్టణ స్లమ్ ప్రాంతాలు, ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రాంతాలు, వలస కుటుంబాల పిల్లలపై ప్రత్యే క దృష్టి సారించా లని సూచించారు.పోలియో కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడంతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్, విద్యాశాఖ, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ తది తర శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని పేర్కొన్నారు. ప్ర ధాన కూడళ్లలో బ్యానర్లు ఏర్పాటు చేయడం, చాటింపు మైకింగ్ నిర్వహించడం, స్థానిక మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టా లని సూచించారు.రూట్ సూపర్వైజర్లు తమ పరిధిలోని బూత్‌లలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, వ్యాక్సిన్ కోల్డ్ చైన్ వ్యవస్థ సక్రమంగా నిర్వహించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ ఎస్. రజిత, జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ పోలియో కార్యక్రమానికి సంబం ధించిన వివిధ అంశాలను వివరించి, పీహెచ్‌సీ వారీగా ఏర్పాట్లను సమీక్షించారు. అదే సమావేశంలో నిక్షయ్ పోషణ్ యోజన కింద జిల్లాలో టీబీ చికిత్స పొందుతున్న 42 మంది లబ్ధిదారుల ఖాతాల్లో నెలకు రూ.1,000 చొప్పున మొత్తం రూ.2, 52,000 జమ చేసినట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్.డి. రామ్‌కు మార్ వెల్లడించారు. టీబీ రోగులు మెరుగైన పోషకాహారం తీసు కొని త్వరగా కోలుకు నేందుకు ఈ ఆర్థిక సాయం ఉపయోగపడుతుందని తెలిపారు.

## ములుగులో ఉత్సాహంగా
# ఒలింపిక్ డే రన్-2026

- క్రీడా స్ఫూర్తిని చాటిన విద్యార్థులు, యువత...
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క

ములుగు జిల్లా, జూన్ 24, మంజీరన్యూస్:

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒలింపిక్ డే రన్-2026 కార్యక్రమాన్ని ములుగు జిల్లా ఒలింపిక్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ములుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. క్రీడల పట్ల యువతలో ఆసక్తిని పెంపొందించడం, ఒలింపిక్ స్ఫూర్తిని ప్రజల్లో వ్యాప్తి చేయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై రన్ ను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడలు కేవలం పోటీలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, శారీరక ధృఢత్వానికి, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. నేటి యువత మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తున్న నేపథ్యంలో క్రీడల వైపు మరింత దృష్టి సారించాలని సూచించారు. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో వ్యాయామం, క్రీడలను భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఒలింపిక్ క్రీడల ప్రధాన సందేశమైన స్నేహం, గౌరవం, ఉత్తమ ప్రతిభ ప్రదర్శన వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడా ప్రతిభకు కొదవలేదని, సరైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు తయారవుతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల కల్పన, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ రన్ లో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఒలింపిక్ జెండాలు, నినాదాలతో ఉత్సాహంగా పరుగులు తీస్తూ క్రీడా స్ఫూర్తిని చాటారు. కార్యక్రమం సందర్భంగా క్రీడల ప్రాముఖ్యత, ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన కల్పించారు. జిల్లాలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఒలింపిక్ డే రన్ విజయవంతం కావడంతో పాల్గొన్న క్రీడాకారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ కమిటీ సభ్యులు, క్రీడా శాఖ అధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం




- భూపాలపల్లిలో 2కే రన్ నిర్వహణ...

భూపాలపల్లి, జూన్ 24, మంజీరన్యూస్ :

మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భూపాలపల్లి జిల్లాలో బుధవారం 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు యువతకు "డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మి ద్దాం" అనే సందేశాన్ని అందించారు. ర్యాలీలో పాల్గొన్న అధి కారులు, విద్యార్థులు, యువత, ప్రజలు మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన నినాదాలు చేస్తూ ముందుకు సాగారు.మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, యువతపై వాటి దుష్ప్రభావాలు, కుటుంబాలు మరియు సమాజంపై ప డే ప్రతికూల ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాట్లాడిన జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల నిర్మూలనలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, డ్రగ్స్ రహిత భూపాలపల్లి జిల్లా నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడా రంగంలో ములుగు జిల్లా సత్తా చాటుతోంది



- జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న ములుగు క్రీడాకారులు
- క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రజా ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది
- క్రీడాకారుల కోసం అథ్లెటిక్స్ స్టేడియం నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా, జూన్24, మంజీరన్యూస్:

క్రీడా రంగంలో ములుగు జిల్లా సత్తాను చాటుతుందని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ములుగు క్రీడాకారులు రాణిస్తున్నారని,క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రజా ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని,క్రీడాకారుల కోసం అథ్లెటిక్స్ స్టేడియం నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.బుధవారం ములుగు ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, భారత ఒలింపిక్ సంఘం, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఒలింపిక్ డే రన్ 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ తో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా మారుమూల ప్రాంతం అయినప్పటికీ క్రీడా రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో గుర్తింపు పొందుతోందన్నారు. జిల్లాకు చెందిన అనేక మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి దేశ విదేశాల్లో ములుగు ఖ్యాతిని చాటుతున్నారని తెలిపారు. పేదరికం, వెనుకబడిన పరిస్థితులు ఉన్నప్పటికీ జిల్లాలోని పిల్లల్లో ఉన్న ప్రతిభ అపారమని,వాలీబాల్, ఆర్చరీ వంటి క్రీడల్లో ములుగు జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి పతకాలు సాధించిన చరిత్ర ఉందన్నారు. క్రికెట్ సహా ఇతర క్రీడల్లో కూడా విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమన్నారు.జిల్లాలో క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అథ్లెటిక్స్ స్టేడియం ఏర్పాటు కోసం వచ్చిన ప్రతిపాదన మేరకు రూ.4 కోట్ల నిధులను వెంటనే మంజూరు చేయించామని, భవిష్యత్తులో అవసరమైన అదనపు సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండటంతో పాటు క్రీడలపై పూర్తి ఏకాగ్రతతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న క్రీడలో విజయం సాధించి ములుగు జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలని,తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షిస్తూ మంత్రి అనసూయ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీఈవో సిద్ధార్థ రెడ్డి, డి.ఎస్.పి రవీందర్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పగడాల వెంకటేశ్వర రెడ్డి, పీడీలు, పిఈటిలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై బూత్ స్థాయి ప్రతినిధులకు శిక్షణ

-ఎర్రుపాలెంలో అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న దుద్దిళ్ల శ్రీను బాబు...

ఖమ్మం జిల్లా,జూన్24, మంజీరన్యూస్:

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులకు ఎర్రుపాలెం మండల కేంద్రంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెరపై చిత్రాల ప్రదర్శన ద్వారా ఓటర్ల జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, వివరాల మార్పులు, అభ్యంతరాల దాఖలు తదితర అంశాలపై ఆయన సమగ్రంగా వివరించారు. బూత్ స్థాయి ప్రతినిధులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు.

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం మండల కేంద్రంలో జరిగిన ఈ శిక్షణ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ స్థాయి ప్రతిని ధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై పూర్తి అవగాహనతో పనిచేయడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని దుద్దిళ్ల శ్రీను బాబు పేర్కొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు
# చట్టరీత్యా నేరం

-ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు...
-డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్ హెచ్చరిక...

భూపాలపల్లి, జూన్24,మంజీరన్యూస్:

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, పరీక్షలు చేసిన వారు, చేయించిన వారు, ప్రోత్స హించిన వారందరూ శిక్షార్హులవుతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ స్పష్టం చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిలాల్లో ప్రస్తుతం మొత్తం 14 స్కానింగ్ సెంటర్లు పని చేస్తున్నాయని, వీటిలో 5 ప్రభుత్వ ఆధ్వర్యంలో, 9 ప్రైవేట్ రంగంలో ఉన్నాయని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.ప్రీ-కన్సెప్షన్ అండ్ ప్రీ-నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ (రాజూచీణు) చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం నిషేధమని, ఈ చట్టంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన, చేయించిన లేదా ప్రోత్సహించిన వారికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే 94405 86982 లేదా 63032 39891 నంబర్లకు వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ అనీషా బేగం (గైనకాలజిస్టు), డాక్టర్ సురేందర్ (పీడియాట్రిషన్), సోషల్ వర్కర్లు, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గట్టమ్మ తల్లి పునః ప్రతిష్ట

భూపాలపల్లి, జూన్24, మంజీరన్యూస్:

టేకుమట్ల మండలంలోని ఆశీరెడ్డిపల్లి గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న గట్టమ్మ తల్లి విగ్రహం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామ సర్పంచ్ జక్కుల కుమారస్వామి ఆధ్వర్యంలో బుధవారం గట్టమ్మ తల్లి పునః ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పునః ప్రతిష్టించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ గట్టమ్మ తల్లి పునః ప్రతిష్ట చేపట్టడం ఆనందంగా ఉందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారం రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు మారం రాంరెడ్డి, మోతె రాజమౌళి, మాజీ ఉప సర్పంచ్ గజ్జి శ్రీనివాస్, ఎంఆర్పీఎస్-టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ, వార్డు సభ్యులు వేశాల కృష్ణ, ఎలుకటి ఎల్లయ్య, ఉడుత సుగుణ, మైస సదానందం, చిలుక లక్ష్మి, మోతె అశ్విని పాల్గొన్నారు.అలాగే గ్రామస్తులు జెట్టి చంద్రయ్య, జెట్టి మహేందర్, మేడిపెల్లి కుమారస్వామి, గజ్జి రాజయ్య, ఇప్పకాయల శ్రీనివాస్, పూరెళ్ల సాయిలు, బండారి ఓదేలు, మారం ధర్మారెడ్డి, ఎలుకటి జంపయ్య, ఎలుకటి సమ్మయ్య, మేర్గు సదానందం, బండారి ఐలయ్య, బండారి ఓదెల మల్లు, పెద్దవేన మధునయ్య, ఎలుకటి కుమార్, బండారి మధునయ్య, ఎలుకటి సారయ్య, చిలుక రమేష్, మేడిపెల్లి మొగిలి, మేడిపెల్లి రవీందర్, ఇచ్చాంతుల కృష్ణ, జక్కుల మధునయ్య, జక్కుల రవీందర్, నస్పూరి అనిల్, బండారి కృష్ణ కుమార్, నస్పూరి మల్లయ్య, నడిగోటి రాజయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## భద్రతతోనే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి

- రామగుండం--2లో త్రైపాక్షిక భద్రతా సమీక్ష సమావేశం
- 'జీరో హార్మ్' లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపు
- గనుల్లో శాస్త్రీయ భద్రతా అధ్యయనాలపై దృష్టి

పెద్దపల్లి, జూన్ 24,మంజీరన్యూస్:

రామగుండం ఏరియా--2లో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఆధ్వర్యంలో 21వ త్రైపాక్షిక భద్రతా సమీక్ష సమావేశం నిర్వహించారు. గనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పాల్గొన్న అధికారులు సూచించారు. సమావేశంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ మాట్లాడుతూ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ఉత్పత్తి పెంపుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. యంత్రాల పని గంటలను సమర్థవంతంగా పెంచి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని సూచించారు. ప్రతి గనిలో శాస్త్రీయ భద్రతా అధ్యయనాలు నిర్వహించి ఉద్యోగుల్లో భద్రతా అవగాహన పెంపొందించాలని అన్నారు. 2026--27 సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను 'జీరో హార్మ్' లక్ష్యంతో సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ఉత్పత్తి, భద్రత రెండింటినీ సమన్వయం చేయాలని సూచించారు. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) సాగేష్ కుమార్ ఎం.ఆర్. నేతృత్వంలోని డీజీఎంఎస్ బృందం గత సమావేశంలో చేసిన సూచనల అమలు తీరును సమీక్షించింది. ప్రమాదాల నివారణ చర్యలు, యంత్రాల భద్రత, విద్యుత్ భద్రత, కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. రామగుండం--2 జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య మాట్లాడుతూ ప్రమాద రహిత ఉత్పత్తి కోసం నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగులు, కార్మికుల్లో భద్రతా సంస్కృతి పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ముందస్తు భద్రతా చర్యల వల్ల ప్రమాదాల అవకాశాలు గణనీయంగా తగ్గుతున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో డీజీఎంఎస్ డిప్యూటీ డైరెక్టర్లు అనిల్ టొప్పో, కౌశిక్ సేన్‌గుప్తా, దీపక్ కుమార్ ప్రభాకర్, కోమల్ చౌదరి, కార్పొరేట్ జీఎం (సేఫ్టీ) కె. సాయిబాబు, ఆర్జీ రీజియన్ జీఎం (సేఫ్టీ) ఎం. మల్లయ్య, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి జి. సాంబశివరావు, సీఎంవోఏఐ ప్రధాన కార్యదర్శి పి. నరసింహులు తదితర అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్టీ రిజర్వేషన్ల స్వర్ణోత్సవాలకు సన్నాహాలు



- ముఖ్యమంత్రిని కలిసిన బస్సు యాత్ర ప్రతినిధులు
- ఇందిరమ్మ ఆశీర్వాద యాత్ర లక్ష్యాలను వివరించిన నేతలు
- లంబాడి, ఎరుకల, యానాది తెగల రిజర్వేషన్లకు 50 ఏళ్లు

హైదరాబాద్, జూన్ 24, ,మంజీరన్యూస్:

తెలంగాణలో లంబాడి, ఎరుకల, యానాది తెగలకు రిజర్వేషన్లు కల్పించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించనున్న స్వర్ణోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు వేగం పుంజుకున్నాయి. ఈ సందర్భంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కలిసి కార్యక్రమ వివరాలను తెలియజేసింది. బస్సు యాత్ర ఉద్దేశాలు, స్వర్ణోత్సవాల నిర్వహణ, గిరిజన సమాజంలో అవగాహన కల్పించేందుకు చేపట్టనున్న కార్యక్రమాలను ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎస్టీలకు రిజర్వేషన్లు అమలులోకి వచ్చి ఐదు దశాబ్దాలు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గిరిజన వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధిలో రిజర్వేషన్ల పాత్ర ఎంతో కీలకమైందని ప్రతినిధులు పేర్కొన్నారు. స్వర్ణోత్సవాల సందర్భంగా గిరిజనుల చరిత్ర, సాధించిన పురోగతి, భవిష్యత్ లక్ష్యాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు బస్సు యాత్ర ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిధుల నుంచి యాత్రకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన సంక్షేమం, సామాజిక న్యాయం అంశాల్లో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నట్లు సమాచారం. గిరిజన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో లోక్‌సభ సభ్యుడు బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే బాలు నాయక్, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్‌తో పాటు పలువురు ప్రతినిధులు ఉన్నారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర ద్వారా గిరిజన హక్కులు, సంక్షేమ కార్యక్రమాలు, రిజర్వేషన్ల ప్రాధాన్యంపై విస్తృత ప్రచారం చేపట్టనున్నట్లు ప్రతినిధులు తెలిపారు. స్వర్ణోత్సవ వేడుకలను గిరిజన సమాజ చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

# విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఏబీవీపీ లక్ష్యం

-ప్రైవేట్ పాఠశాలలకు అధికార పార్టీ నేతలు వత్తాసు పలకడం సిగ్గుచేటు...
-అడప సాయికిరణ్ విమర్శ...

మహాదేవపూర్, జూన్24, మంజీరన్యూస్:

విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయడమే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ప్రధాన లక్ష్యమని ఏబీవీపీ నగర కార్యదర్శి అడప సాయికిరణ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బంద్ విజయవంతం కావడంతో కొందరు కాంగ్రెస్ నాయకులు రాజకీయ ప్రేరేపిత విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఏబీవీపీకి ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదని, విద్యార్థుల సమస్యలపై పనిచేసే స్వతంత్ర విద్యార్థి సంస్థగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. సంస్థపై విమర్శలు చేసే ముందు ఏబీవీపీ చరిత్ర, విద్యార్థి ఉద్యమాల గురించి తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా విజయవంతమైన బంద్‌ను జీర్ణించుకోలేక కొందరు రాజకీయ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023లో జరిగిన టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనపై మొదటగా స్పందించి పోరాటం చేసిన విద్యార్థి సంస్థ ఏబీవీపీయేనని గుర్తు చేశారు. అప్పట్లో విద్యార్థుల హక్కుల కోసం పోరాడినట్లే ప్రస్తుతం కూడా అదే ధోరణిలో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై పోరాటానికి పిలుపునిస్తే అధికార పార్టీ నాయకులు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు మద్దతు ఇవ్వడం బాధాకరమన్నారు. విద్యార్థుల సమస్యలపై అధికార పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు.

ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి, రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు అందిస్తామని హామీలు



ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వాలు మారినా విద్యార్థుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాటం చేయడం ఏబీవీపీ బాధ్యతగా భావిస్తుందని తెలిపారు. విద్యార్థుల సమస్యలను పక్కదారి పట్టించేందుకు కొందరు చేస్తున్న రాజకీయ విమర్శలను విద్యార్థి సమాజం నమ్మబోదని, హక్కుల సాధన కోసం ఏబీవీపీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్, సుశాంత్, సాయి, సంతోష్‌లు పాల్గొన్నారు.

## బీసీ బాలుర హాస్టల్‌లో మౌలిక సదుపాయాల కొరత



మహాదేవపూర్, జూన్24, మంజీర న్యూస్:

మహాదేవపూర్ మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయి. హాస్టల్‌లో 35 మందికి పైగా విద్యార్థులు ఉంటున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ, హాస్టల్‌లో గత కొన్ని నెలలుగా బాత్రూమ్ సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హాస్టల్‌లో చేపట్టాల్సిన చిన్నచిన్న మరమ్మతుల కోసం నిధులు మంజూరైనప్పటికీ, పనులు పూర్తి స్థాయిలో జరగలేదని పేర్కొన్నారు. మరమ్మతుల కాంట్రాక్టు తీసుకున్న వ్యక్తి పనులను మధ్యలోనే నిలిపివేసి వెళ్లిపోయాడని హాస్టల్ వార్డెన్ తమ దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో విద్యార్థులు ఉదయం పాఠశాలలకు వెళ్లే సమయంలో మరింత ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ సమస్యలపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఎస్ఎఫ్ఐ తరఫున వినతులు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే హాస్టల్ విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ హైమావతి
- నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి
- హుస్నాబాద్ నియోజకవర్గ అధికారుల సమీక్షలో ఆదేశం

హుస్నాబాద్ ప్రతినిధి, జూన్ 24, మంజీరన్యూస్:





హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో సాగుతున్న వివిధ శాఖల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల అభివృద్ధి కార్యక్రమాలపై ఆర్డీవో రామ్మూర్తితో కలిసి ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని ఉపాధి హామీ సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, హెల్త్ సబ్‌సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (గ్రాంజ) మరమ్మతులు, జీపీ భవనాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పీహెచ్‌సీల మేజర్, మైనర్ రిపేర్లను త్వరితగతిన ముగించాలని, ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే మొదలుపెట్టేలా కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకురావాలని స్పష్టం చేశారు.

**రోడ్డు పనుల్లో వేగం పెంచాలి**

ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, ముఖ్యంగా హుస్నాబాద్ - కొత్తపల్లి నాలుగు వరుసల రహదారి పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని జంక్షన్ డెవలప్‌మెంట్, ఎల్లమ్మచెరువు రోడ్డు, అర్చులు, సుందరీకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సిద్దిపేట టూ ఎల్కతుర్తి జాతీయ రహదారి పనులు 85 శాతం పూర్తయ్యాయని తెలుపుతూ.. పందిళ్ళ టోల్ ప్లాజా నిర్మాణం, బస్వాపూర్ ఫారెస్ట్ క్లియరెన్స్ సమస్యలను పరిష్కరించి మిగతా పనులు పూర్తి చేయాలని సూచించారు. రహదారి విస్తరణకు అడ్డంగా ఉన్న విగ్రహాల తొలగింపునకు సంబంధించి సర్పంచులు, సెక్రటరీలతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

**గౌరవెల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో 'భగీరథ' పనులు**

గౌరవెల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో మిషన్ భగీరథ పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని, అలాగే విద్యుత్ శాఖ గ్రామాల్లో నిర్మిస్తున్న సబ్‌స్టేషన్ల పనులను త్వరగా ముగించాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు.

## నవజాత శిశు మరణాల నివారణకు సమన్వయంతో పని చేయాలి

-డీఎంహెచ్‌వో డా.మధుసూదన్....

భూపాలపల్లి, జూన్24, మంజీరన్యూస్:



నవజాత శిశువుల మరణాలను తగ్గించేందుకు అన్ని వైద్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డా. మధుసూదన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఐడీఓసీ ప్రాంగణంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీజీహెచ్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు. నవజాత శిశు సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. మొదటి సంవత్సరం వయస్సు పిల్లలకు అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా వేయించాలని, ఈ సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని డీఎంహెచ్‌వో తెలిపారు. అధిక ప్రమాదం (హైరిస్క్) గర్భిణులను గుర్తించి నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. శిశువులకు జననం అనంతరం ముర్రుపాలు అందించడంతో పాటు కనీసం ఒక సంవత్సరం పాటు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. గర్భధారణ సమయంలో తప్పనిసరిగా నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్--ఫోలిక్ యాసిడ్ మాత్రలను క్రమం తప్పకుండా వాడడం ద్వారా మాతృ మరణాలు, శిశు మరణాలను గణనీయంగా తగ్గించ వచ్చని పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో సకాలంలో సిజేరియన్ శస్త్రచికిత్సలు నిర్వహించడం ద్వారా నవజాత శిశువుల ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ భూపాలపల్లి ఆర్ఎంఓ డా. నాగ శశికాంత్, అసోసియేట్ ప్రొఫెసర్లు డా. సంధ్య, డా. సురేందర్, పీడియాట్రిక్ విభాగం వైద్యులు, పీఓ ఎంసీహెచ్ డా. శ్రీదేవి, డా. శ్రీధర్, డా. నాగరాణి, డా. సందీప్, డెమో శ్రీదేవి, డీడీఎం మధు తదితరులు పాల్గొన్నారు.





## విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు

- చెన్నూరులో 33 కేవీ దేవులవాడ ఫీడర్ ప్రారంభం
- విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి
- టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి సమీక్ష

మంచిర్యాల, జూన్ 24, మంజీరన్యూస్:

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. బుధవారం మంచిర్యాల జిల్లా చెన్నూరులో పర్యటించిన ఆయన కొత్తగా ఏర్పాటు చేసిన 33 కేవీ దేవులవాడ ఫీడర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా 132/33 కేవీ చెన్నూర్ సబ్‌స్టేషన్‌ను సందర్శించిన సీఎండీ విద్యుత్ సరఫరా వ్యవస్థ, లోడ్ పరిస్థితులు, పరికరాల పనితీరు, భవిష్యత్ అవసరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కొత్తగా ప్రారంభించిన 33 కేవీ దేవులవాడ ఫీడర్ ద్వారా సంబంధిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు లోడ్ పంపిణీ సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. దీంతో వినియోగదారులకు మెరుగైన సేవలు అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వేమనపల్లి--కోటపల్లి ప్రాంతాల మధ్య ఇంటర్‌లింకింగ్ లైన్ల ఏర్పాటుపై కూడా అధికారులతో చర్చించారు. ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా మార్గాలు అందుబాటులోకి వస్తే అత్యవసర పరిస్థితుల్లో కూడా విద్యుత్ అంతరాయాలు తగ్గుతాయని అన్నారు. ఈ అంశంపై సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చెన్నూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను సందర్శించి ఫీడర్‌వారీ లోడ్లు, నిర్వహణ ప్రమాణాలు, వినియోగదారుల అవసరాలపై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ అంతరాయాలను తగ్గిస్తూ నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సబ్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. కొత్తగా నిర్మిస్తున్న ఎస్పీఎం షెడ్, విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణ పనులను కూడా పరిశీలించిన సీఎండీ, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆధునిక సౌకర్యాలతో కార్యాలయాలను అభివృద్ధి చేసి వినియోగదారులకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే సంస్థ లక్ష్యమని తెలిపారు.



# బంగారం ధరల్లో తగ్గుదల..

**హైదరాబాద్, జూన్ 24, మంజీరన్యూస్:**

బంగారం కొనాలనుకునే వారికి శుభవార్త. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. అమెరికా డాలర్ బలపడటం, అక్కడి బాండ్ రాబడులు పెరగడం వంటి కారణాలతో పసిడిపై డిమాండ్ తగ్గినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330గా నమోదైంది. అదే సమయంలో 22 క్యారెట్ల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,32,300గా ఉంది. వెండి ధరలు కూడా తగ్గి, కిలో వెండి రూ.2,40,000గా కొనసాగుతోంది.తెలంగాణలోని వరంగల్, నిజామాబాద్, ఖమ్మం నగరాల్లో కూడా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330గా, 22 క్యారెట్లు రూ.1,32,300గా ఉంది. ఏపీలోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, నెల్లూరు, తిరుపతి వంటి నగరాల్లో కూడా ఇదే ధరలు కొనసాగుతున్నాయి.దేశంలోని ప్రధాన నగరాల విషయానికి వస్తే చెన్నైలో ధర కొంత ఎక్కువగా రూ.1,45,640గా నమోదైంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు వంటి నగరాల్లో మాత్రం ధరలు హైదరాబాద్ స్థాయిలోనే ఉన్నాయి. ఢిల్లీ, జైపూర్ నగరాల్లో స్వల్పంగా అధిక ధరలు కనిపిస్తున్నాయి.మార్కెట్ నిపుణుల ప్రకారం అంతర్జాతీయ పరిస్థితులు స్థిరపడితే ధరల్లో మరింత మార్పులు వచ్చే అవకాశం ఉంది. బంగారం ధరలు రోజువారీగా మారుతుండటంతో కొనుగోలు చేసే ముందు తాజా ధరలు పరిశీలించాలని సూచిస్తున్నారు.

# బజాజ్ ఆటోపై రాన్సమ్‌వేర్ దాడి..




**ముంబై, జూన్ 24, మంజీరన్యూస్:**

ప్రముఖ వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో లిమిటెడ్ సైబర్ దాడికి గురైనట్లు అధికారికంగా ప్రకటించింది. కంపెనీ ఐటీ మౌలిక వసతులపై రాన్సమ్‌వేర్ దాడి జరిగినట్లు మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో గుర్తించినట్లు సంస్థ వెల్లడించింది.ఈ సైబర్ దాడి ప్రభావం బజాజ్ ఆటోతో పాటు దాని అనుబంధ సంస్థ బజాజ్ ఆటో టెక్నాలజీ లిమిటెడ్‌పై కూడా పడినట్లు కంపెనీ తెలిపింది. వెంటనే అప్రమత్తమైన అంతర్గత సాంకేతిక బృందాలు, యాజమాన్యం, అలాగే బయటి సైబర్ భద్రత నిపుణులు కలిసి రక్షణ చర్యలు ప్రారంభించినట్లు సమాచారం.సకాలంలో స్పందించడం వల్ల ప్రమాద తీవ్రతను పెద్ద స్థాయిలో అదుపులోకి తెచ్చినట్లు సంస్థ పేర్కొంది. ఈ ఘటనపై ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌కు కూడా సమాచారం అందించినట్లు బజాజ్ ఆటో స్పష్టం చేసింది.అయితే ఈ దాడి వల్ల ఎంత డేటా లీక్ అయ్యింది, రోజువారీ కార్యకలాపాలకు ఎంత మేర ప్రభావం పడింది, అలాగే ఆర్థిక నష్టం ఎంత అన్న విషయాలపై ఇప్పటివరకు స్పష్టత రాలేదు. ఉత్పత్తి ప్రక్రియపై ప్రభావం ఉందా లేదా అన్నది కూడా కంపెనీ ఇంకా వెల్లడించలేదు.ప్రస్తుతం ఐటీ వ్యవస్థలను పునరుద్ధరించే పనులు కొనసాగుతున్నాయని, త్వరలో మరిన్ని వివరాలు వెల్లడిస్తామని కంపెనీ వర్గాలు తెలిపాయి.

## తెలుగు రాష్ట్రాల్లో స్థిరంగా

# ఇంధన ధరలు..

**హైదరాబాద్, జూన్ 24, మంజీరన్యూస్:**




దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు అంతర్జాతీయ ముడి చమురు మార్కెట్ ఒడిదుడుకులపై ఆధారపడి ఉండగా, ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు ధరలను సమీక్షించి కొత్త రేట్లను ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలో జూన్ 24, 2026న తెలుగు రాష్ట్రాల్లో ఇంధన ధరలు దాదాపు స్థిరంగా కొనసాగాయి.హైదరాబాద్‌లో నేటి ధరల ప్రకారం లీటర్ పెట్రోల్ రూ.115.69గా, డీజిల్ రూ.103.82గా నమోదైంది. గత కొన్ని రోజులుగా ధరల్లో పెద్దగా మార్పులు లేకపోయినా, రవాణా ఖర్చులు స్థానిక పన్నుల కారణంగా జిల్లాల వారీగా స్వల్ప వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. వరంగల్ సహా ఇతర తెలంగాణ ప్రధాన నగరాల్లో కూడా ధరలు ఇదే స్థాయిలో కొనసాగుతున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో లీటర్ పెట్రోల్ ధర రూ.117.68గా ఉండగా, డీజిల్ రూ.105.36 వద్ద విక్రయమవుతోంది. విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి వంటి నగరాల్లో కూడా దాదాపు ఇదే ధరలు కొనసాగుతున్నాయని సమాచారం.ఇంధన ధరలు ప్రతిరోజూ మారే అవకాశం ఉండటంతో వాహనదారులు తమ ప్రాంతంలోని తాజా రేట్లను బంకుల్లో లేదా అధికారిక వనరుల ద్వారా తనిఖీ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# నీరవ్ మోడీకి లండన్ హైకోర్టు షాక్..

**– బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రూ.100 కోట్లకు పైగా చెల్లించాలంటూ తీర్పు**

**లండన్, జూన్ 24, మంజీరన్యూస్:**

పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీకి లండన్ హైకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆయనకు చెందిన కంపెనీకి ఇచ్చిన రుణానికి వ్యక్తిగత హామీ కింద బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 10.7 మిలియన్ డాలర్లకు పైగా (సుమారు రూ.100 కోట్ల కు పైగా) చెల్లించాలని కోర్టు తీర్పు వెలు వరించింది.లండన్ సర్క్యూట్ కమర్షియల్ కోర్టు జస్టిస్ సైమన్ టింక్లర్ ఈ తీర్పును ప్రకటిస్తూ, అసలు బకాయి అయిన 4.1 మిలియన్ డాలర్లకు అదనంగా వడ్డీ కలిపి మొత్తం చెల్లించాల్సిన బాధ్యత నీరవ్ మోడీపై ఉందని స్పష్టం చేశారు. బ్యాంకు కోరిన మొత్తం ఎందుకు చెల్లించకూడదో చెప్పేందుకు ఆయన తరఫున సరైన వాదనలు సమర్పించలేదని కోర్టు పేర్కొంది.ఈ కేసు 2012లో దుబాయ్‌కు చెందిన ఫైర్‌స్టార్ డైమండ్ ఫ్జీజు కంపెనీకి బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన రుణానికి సంబంధించినది. 2013లో రుణం తిరిగి చెల్లించక పోతే బాధ్యతను స్వీకరిస్తానని నీరవ్ మోడీ వ్యక్తిగత హామీ పత్రంపై సంతకం చేశారు. 2018లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభ కోణం వెలుగులోకి వచ్చిన తర్వాత, బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా రుణ వసూళ్ల కోసం చర్యలు ప్రారంభించింది. అయితే నోటీసులు అందలేదని, హామీ అమలు చేయలేమని నీరవ్ మోడీ వాదించగా, కోర్టు ఆ వాదనలను తిరస్కరించింది.ఈ తీర్పు బ్యాంక్ ఆఫ్ ఇండియాకు కీలక న్యాయ విజయంగా పరిగణించబడుతోంది. ప్రస్తుతం నీరవ్ మోడీ బ్రిటన్‌లో జైల్లో ఉండగా, ఆయనను భారత్‌కు అప్పగించే ప్రక్రియపై కూడా వేర్వేరు కేసులు కొనసాగుతున్నాయి.



# కుటుంబానికి బెస్ట్ 7-సీటర్ సిఎన్‌జి కార్లు..




**న్యూఢిల్లీ, జూన్ 24, మంజీరన్యూస్:**

సొంత కారు కొనడం ప్రతి మధ్యతరగతి కుటుంబానికి ఒక కల. అయితే పెద్ద కుటుంబాలకు 5-సీటర్ కార్లు సరిపోకపోవడం, 7-సీటర్ కార్ల ధరలు, ఇంధన ఖర్చులు భారంగా మారడం సాధారణ సమస్య. ఈ నేపథ్యంలో బడ్జెట్ ఫ్రెండ్లీగా మంచి మైలేజ్ ఇచ్చే సిఎన్జి 7-సీటర్ కార్లు ఇప్పుడు ఎక్కువగా ఆదరణ పొందుతున్నాయి. దేశంలోనే అత్యంత తక్కువ ధరలో లభించే 7-సీటర్ సిఎన్జి కారుగా మారుతి సుజుకి ఈకో గుర్తింపు పొందింది. దీని ధర సుమారు రూ.6.36 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. 1.2 లీటర్ ఇంజిన్‌తో ఈ కారు సిఎన్జిపై సుమారు 26.78 కిలోమీటర్లు /కిలో వరకు మైలేజ్ అందిస్తుంది. చిన్న వ్యాపారాలు, పెద్ద కుటుంబాలకు ఇది బడ్జెట్‌లో మంచి ఎంపికగా నిలుస్తోంది.ఫ్యామిలీ ఎమ్‌పీవీ సెగ్మెంట్‌లో మారుతి సుజుకి ఎర్టిగా అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్‌గా ఉంది. దీని ధరలు రూ.8.80 లక్షల నుంచి రూ.12.94 లక్షల వరకు ఉన్నాయి. 1.5 లీటర్ ఇంజిన్‌తో ఉన్న ఈ కారు సిఎన్జి వేరియంట్‌లో సుమారు 26.11 కిలోమీటర్లు/కిలో మైలేజ్ ఇస్తుంది.

9 అంగుళాల టచ్ స్క్రీన్, 360 డిగ్రీ కెమెరా, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, క్రూజ్ కంట్రోల్ వంటి ప్రీమియం ఫీచర్లు ఇందులో ఉన్నాయి. నిస్సాన్ గ్రావైట్ విషయంలో ప్రత్యేకత ఏమిటంటే, ఇందులో ట్విన్ సిలిండర్ టెక్నాలజీతో సిఎన్జి కిట్ అందుబాటులో ఉంది. దీని వల్ల బూట్ స్పేస్ తగ్గకుండా ఉపయోగించుకోవచ్చు. ఈ సిఎన్జి కిట్ ధర సుమారు రూ.82,999గా నిర్ణయించారు. దీనిపై 3 సంవత్సరాలు లేదా 1 లక్ష కిలోమీటర్ల వారంటీ కూడా అందిస్తున్నారు.మొత్తం మీద బడ్జెట్ తక్కువగా ఉన్న వారికి మారుతి ఈకో, ఫీచర్లు కావాలనుకునే వారికి ఎర్టిగా, అలాగే బూట్ స్పేస్ కూడా కావాలనుకునే వారికి నిస్సాన్ గ్రావైట్ సిఎన్జి కిట్ మంచి ఎంపికలుగా నిలుస్తాయి.

# ఒకే యాప్‌లో అన్ని ఆటో పేమెంట్లు..

**న్యూఢిల్లీ, జూన్ 24, మంజీరన్యూస్:**

ఆటో పేమెంట్ ఈ-మాండేట్‌లను నిర్వహించడం మరింత సులభం కానుంది. డిజిటల్ చెల్లింపులను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా వినియోగదారులు తమ అన్ని ఆటో పేమెంట్లు, సబ్‌స్క్రిప్షన్లు, బిల్లులు, ఈఎంఐలను ఒకే చోట చూసుకోవచ్చు.ఈ కొత్త వ్యవస్థ అందుబాటులోకి వస్తే ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి ఏ యూపీఐ యాప్‌లోనైనా యూజర్‌కు సంబంధించిన అన్ని యాక్టివ్ ఆటో-పే మాండేట్‌లు ఒకే చోట కనిపిస్తాయి. వేర్వేరు యాప్‌లలోకి వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని వివరాలు ఒకే డాష్‌బోర్డ్‌లో నిర్వహించుకోవచ్చు.అయితే ఒక సబ్‌స్క్రిప్షన్‌ను రద్దు చేయడం లేదా మార్పులు చేయడం మాత్రం మొదటిసారి ఆ మాండేట్ సెట్ చేసిన యాప్ ద్వారానే చేయాల్సి ఉంటుంది. వినియోగదారు ప్రస్తుతం ఉపయోగిస్తున్న యాప్ నుండి నేరుగా సంబంధిత యాప్‌కు రీడైరెక్ట్ అవుతారు. ప్రస్తుతం యూపీఐ ఆటోపే లావాదేవీ లలో కొన్ని సాంకేతిక సమస్యలు కూడా ఎదురవుతున్నాయి. ముఖ్యంగా బ్యాంక్ ఖాతాలో తగినంత బ్యాలెన్స్ లేకపోవడం లేదా ఇతర సాంకేతిక కారణాల వల్ల చాలా ట్రాన్సాక్షన్లు విఫలమవుతున్నాయి.




కొన్ని అంచనాల ప్రకారం ఆటోపే లావాదేవీలలో పెద్ద శాతం ఫెయిల్ అవుతున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో తన వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు ప్రయత్నిస్తోంది. యూపీఐ వినియోగం భారీగా పెరుగుతున్నందున ఆటోపే సిస్టమ్‌పై ఆధారపడే వినియోగదారుల సంఖ్య కూడా పెరుగుతోంది. అందుకే అన్ని ఈ-మాండేట్‌లను ఒకే చోట చూపించే ఈ కొత్త ఫీచర్‌ను త్వరలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.



# డ్రీమ్ బైక్ కొనేందుకు 10-3-15 రూల్..

**న్యూఢిల్లీ, జూన్ 24, మంజీరన్యూస్:**

సొంత బైక్ కొనడం చాలామందికి ఒక కల. కానీ ఆర్థిక ఒత్తిడి లేకుండా ఈఎంఐలు కట్టాలంటే సరైన ప్లానింగ్ అవసరం. నిపుణులు సూచిస్తున్న 10-3-15 రూల్‌ను పాటిస్తే జీతానికి తగ్గ బడ్జెట్‌లో బైక్ కొనుగోలు చేయడం సులభమవుతుంది.ఈ నియమం ప్రకారం బైక్ కొనేటప్పుడు ముందుగా మొత్తం ధరలో 10 శాతం డౌన్ పేమెంట్‌గా చెల్లించాలి. మిగిలిన మొత్తాన్ని గరిష్టంగా 3 సంవత్సరాల (36 నెలలు) ఈఎంఐగా మార్చుకోవాలి. ముఖ్యంగా నెలవారీ ఈఎంఐ మీ జీతంలో 15 శాతాన్ని మించకుండా చూసుకోవడం కీలకం. ఇలా చేస్తే ఆర్థిక ఒత్తిడి లేకుండా బైక్ నిర్వహణ సులభమవుతుంది.ఉదాహరణకు నెలకు రూ.20,000 జీతం ఉన్నవారు ఈఎంఐగా సుమారు రూ.3,000 వరకు మాత్రమే ఖర్చు చేయాలి. ఈ లెక్క ప్రకారం వారు సుమారు రూ.1 లక్ష వరకు విలువైన బైక్ కొనుగోలు చేయగలరు.నెలకు రూ. 30,000 జీతం ఉన్నవారు సుమారు రూ.4,500 ఈఎంఐ వరకు భరించగలరు. ఈ రేంజ్‌లో వారు సుమారు రూ.1.6 లక్షల వరకు విలువైన బైక్ కొనుగోలు చేయవచ్చు.నెలకు రూ.50,000 జీతం ఉన్నవారు సుమారు రూ.7,500 ఈఎంఐ వరకు వెళ్లవచ్చు. ఈ బడ్జెట్ ప్రకారం వారు సుమారు రూ.2.7 లక్షల వరకు విలువైన బైక్‌ను కొనుగోలు చేయగలరు. ఈ విధంగా జీతానికి అనుగుణంగా బడ్జెట్ ప్లాన్ చేసుకుంటే అప్పుల భారం లేకుండా డ్రీమ్ బైక్‌ను సులభంగా సొంతం చేసుకోవచ్చు. ఈ 10-3-15 రూల్‌ను బైక్ కొనుగోళ్లకే కాకుండా ఇతర పెద్ద కొనుగోళ్లకు కూడా వర్తింపజేయవచ్చు.

# క్రెడిట్ కార్డ్ ఎలా వాడాలి?

**న్యూఢిల్లీ, జూన్ 24, మంజీరన్యూస్:**

క్రెడిట్ కార్డ్ నేటి ఆర్థిక వ్యవస్థలో ఒక కీలక ఆర్థిక సాధనంగా మారింది. సరైన విధంగా ఉపయోగిస్తే ఇది వడ్డీ లేని తాత్కాలిక రుణంగా మారి అనేక ఆర్థిక ప్రయోజనాలను అందిస్తుంది. అయితే నిర్లక్ష్యంగా వాడితే అధిక వడ్డీ భారం అప్పుల సమస్యలకు దారితీసే ప్రమాదం కూడా ఉంటుంది.క్రెడిట్ కార్డ్‌ను బ్యాంక్ ఇచ్చే ఒక రకమైన తాత్కాలిక లోన్‌గా పరిగణించవచ్చు. మీరు ఏదైనా కొనుగోలు చేసిన తర్వాత ఆ మొత్తం బిల్లింగ్ సైకిల్‌లో బిల్లు రూపంలో వస్తుంది. సాధారణంగా 45 రోజుల వరకు వడ్డీ లేని గడువు లభిస్తుంది. ఈ సమయంలో పూర్తి బిల్లు చెల్లిస్తే ఎలాంటి వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఉండదు.క్రెడిట్ కార్డ్‌ల ప్రధాన ప్రయోజనాల్లో డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌లు, రివార్డ్ పాయింట్లు ఉన్నాయి. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో ప్రత్యేక ఆఫర్లు కూడా లభిస్తాయి. అదనంగా మోసపూరిత లావాదేవీలకు సంబంధించి మెరుగైన రక్షణ కూడా క్రెడిట్ కార్డ్‌లకు ఉంటుంది.అయితే జాగ్రత్తలు తీసుకోకపోతే ఇవి పెద్ద ఆర్థిక భారంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా కేవలం కనీస చెల్లింపు మాత్రమే చేయడం వల్ల మిగిలిన మొత్తంపై 24% నుంచి 48% వరకు అధిక వడ్డీ పడుతుంది. ఇది వినియోగదారులను అప్పుల ఊబిలోకి నెట్టే ప్రమాదం కలిగిస్తుంది.క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో కూడా చాలా ముఖ్యమైన అంశం. మీ లిమిట్‌లో 30% లోపు మాత్రమే ఖర్చు చేయడం ద్వారా సిబిల్ స్కోర్ మెరుగుపడుతుంది. ఉదాహరణకు రూ.1 లక్ష లిమిట్ ఉంటే రూ.30,000 లోపు ఖర్చు చేయడం మంచిది. ఎక్కువ కార్డులు కలిగి ఉండటం కొంతవరకు ఉపయోగకరమైనా, వాటి నిర్వహణ మరియు బిల్లుల గమనికలో జాగ్రత్త అవసరం.స్థిర ఆదాయం ఉన్న ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు సరైన ఆదాయ రుజువులతో క్రెడిట్ కార్డ్ పొందవచ్చు.



## శ్రద్ధా కపూర్ 'ఈత' టీజర్ విడుదల..

– భావోద్వేగ సన్నివేశాలతో ఆకట్టుకున్న బయోపిక్

ముంబై, జూన్ 24, మంజీరన్యూస్:

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఈత' అధికారిక టీజర్ విడుదలైంది. 'ఛావా' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ బయోపిక్ డ్రామాకు దర్శకత్వం వహిస్తున్నారు.మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద, లావణి నృత్య కళాకారిణి విఠాబాయి నారాయణగాంకర్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రణదీప్ హుడా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో శ్రద్ధా కపూర్ మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. గర్భవతిగా ఉండి కూడా స్టేజ్‌పై నృత్యం చేయడం, ప్రసవ వేదన అనుభవిస్తూనే కళ కోసం రంగస్థలంపైకి రావడం వంటి భావోద్వేగ సన్నివేశాలు టీజర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి."మంచంపై పడి చనిపోతే నన్ను ఒక నిస్సహాయురాలిగా గుర్తుంచుకుంటారు. అదే నృత్యం చేస్తూ చనిపోతే ఒక చరిత్రగా నిలిచిపోతాను" అంటూ శ్రద్ధా కపూర్ చెప్పే డైలాగ్ టీజర్‌కు మరింత బలం చేకూర్చింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.కళ కోసం జీవితాన్నే పణంగా పెట్టిన ఓ మహిళ కథగా 'ఈత' రూపొందుతున్నట్లు టీజర్ స్పష్టత ఇస్తోంది. భావోద్వేగం, ఆవేదన, పోరాటం, కళపై ఉన్న అంకితభావం వంటి అంశాలను దర్శకుడు టీజర్‌లో బలంగా చూపించినట్లు కనిపిస్తోంది. ఇక ఈ చిత్రం 2026 ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది. టీజర్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతుండగా, శ్రద్ధా కపూర్ నటనపై సినీ అభిమానుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## చరణ్‌పై చిరంజీవి భావోద్వేగ పోస్ట్..



– తండ్రిగా గర్వంగా ఉందన్న మెగాస్టార్

హైదరాబాద్, జూన్ 24, మంజీరన్యూస్:



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో రామ్ చరణ్‌కు లభించిన ప్రత్యేక గుర్తింపుపై మెగాస్టార్ చిరంజీవి భావోద్వేగంగా స్పందించారు. సోషల్ మీడియా వేదికగా చేసిన తన పోస్టులో కొడుకు సాధించిన విజయాన్ని చూసి తండ్రిగా ఎంత గర్వంగా ఉందో హృదయానికి హత్తుకునేలా వ్యక్తం చేశారు.చిరంజీవి తన పోస్టును సుమతీ శతకంలోని ప్రసిద్ధ పద్యంతో ప్రారంభించారు. "పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించినపుడే పుట్టదు, జనులా పుత్రుని గనుగొని పొగడగా, పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ" అంటూ రాసిన ఆయన, కొడుకు పుట్టడమే తండ్రికి అసలైన ఆనందం కాదని, సమాజంలో ఆ కొడుకు గొప్పతనాన్ని గుర్తించి ప్రశంసించినప్పుడే తండ్రికి నిజమైన సంతోషం కలుగుతుందని పేర్కొన్నారు.నిన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమంలో రామ్ చరణ్‌ను "న్యూ ఏజ్ మెగాస్టార్"గా సంబోధించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చిరంజీవి తెలిపారు. ఇలాంటి ప్రతిష్టాత్మక వేదికలపై చరణ్‌కు లభిస్తున్న గౌరవం, గుర్తింపు చూస్తుంటే తండ్రిగా గర్వంగా ఉందన్నారు.రామ్ చరణ్ తన కృషి, అంకితభావం, నటనతో ప్రేక్షకుల అభిమానాన్ని మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా విశేషమైన గుర్తింపును కూడా సంపాదించుకున్నాడని చిరంజీవి ప్రశంసించారు. ఇక ముందు కూడా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొన్నారు.చిరంజీవి చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా అభిమానులతో పాటు సినీ అభిమానులు కూడా ఈ పోస్టును పెద్ద ఎత్తున షేర్ చేస్తూ రామ్ చరణ్‌కు అభినందనలు తెలియజేస్తున్నారు.

# ప్రభాస్ 'స్పిరిట్'కు టైటిల్ వివాదం..

– కోర్టు దాకా వెళ్లే సూచనలు

హైదరాబాద్, జూన్ 24, మంజీర న్యూస్:

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం స్పిరిట్' కొత్త వివాదంలో చిక్కుకుంది. ఇంకా షూటింగ్ దశలో ఉన్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి ఇప్పుడు టైటిల్ సమస్య తలెత్తడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 'స్పిరిట్' పేరుపై హక్కులు తమవేనని చెబుతూ 'స్పిరిట్ ఈజ్ నాట్ వన్' అనే చిన్న చిత్ర నిర్మాతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. 'స్పిరిట్ ఈజ్ నాట్ వన్' నిర్మాత నరసమ్మ కుటుంబం ఈ వివాదాన్ని బహిరంగంగా ప్రస్తావించింది. తమ కుటుంబం గొర్రెలు, మేకలు, ఇతర ఆస్తులు విక్రయించి ఎంతో కష్టపడి ఈ సినిమాను నిర్మించిందని వారు చెబుతున్నారు. నరసమ్మ కుమారుడు, ఆ చిత్ర హీరో రవి మాట్లాడుతూ, తాము 2024 ఫిబ్రవరిలోనే 'స్పిరిట్' టైటిల్‌ను అధికారికంగా చాంబర్‌లో నమోదు చేయించుకున్నామని, ప్రభాస్ సినిమా బృందం మాత్రం తరువాత అదే పేరును రిజిస్టర్ చేసుకుందని ఆరోపించాడు.టి-సిరీస్ సంస్థ తమ ఇంటి చిరునామాకు లీగల్ నోటీసులు పంపిందని, దానికి తాము కూడా న్యాయవాది ద్వారా సమాధానం ఇచ్చామని రవి వెల్లడించాడు. తమ సినిమా ఇప్పటికే సెన్సార్ పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉందని, అందువల్ల చట్టపరంగా తమకే బలమైన హక్కులు ఉన్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశాడు. అవసరమైతే కోర్టుకు వెళ్లేందుకు సిద్ధమని కూడా స్పష్టం చేశాడు.ఇక ఈ వివాదం నేపథ్యంలో ప్రభాస్ 'స్పిరిట్' విడుదలకు ఆటంకాలు తలెత్తే అవకాశం ఉందన్న చర్చ సోషల్ మీడియాలో జోరందుకుంది. మరోవైపు, ఈ వ్యవహారాన్ని కోర్టు బయటే పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ రవి మరో ఆరోపణ చేశాడు. అయితే ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు టి-సిరీస్,

దర్శకుడు సందీప్ రెడ్డి వంగా లేదా 'స్పిరిట్' చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు.ఇప్పటికే 'స్పిరిట్' సినిమా దేశవ్యాప్తంగా భారీ అంచనాలు సృష్టిస్తోంది. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టి ఉంది. అయితే ఇప్పుడు టైటిల్ వివాదం తెరపైకి రావడంతో సినిమా చుట్టూ మరోసారి ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.




# 'వారణాసి' షూటింగ్‌కు బ్రేక్..

– కుటుంబంతో మహేష్ వెకేషన్

హైదరాబాద్, జూన్ 24, మంజీర న్యూస్:

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై దేశ వ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. పాన్ వరల్డ్ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న మహేష్ బాబు తాజాగా చిన్న విరామం తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి వెకేషన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మహేష్ బాబు తన భార్య నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితారలతో కలిసి కనిపించారు. కుటుంబంతో కలిసి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించిన వీడియోలు, ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వారణాసి' షూటింగ్‌కు మహేష్ బాబు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు స్పష్టమైంది.సినీ వర్గాల సమాచారం ప్రకారం మహేష్ బాబు జూలై 1, 2026 నుంచి మళ్లీ 'వారణాసి' షూటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. వరుసగా నెలల తరబడి షూటింగ్‌లో పాల్గొన్న అనంతరం కుటుంబంతో కొంత సమయం గడపాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.




ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు పాత్రల గురించి వస్తున్న వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ సినిమాలో ఆయన 'రుద్ర' పాత్రలో కనిపించడమే కాకుండా, శ్రీరాముడి పాత్రలో కూడా ద్విపాత్రాభినయం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్లు, అడ్వెంచర్ సన్నివేశాలు సినిమా ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక ఈ చిత్రంలో 'మందాకిని' పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత కె.ఎల్. నారాయణ నిర్మిస్తుండగా, ఎస్ఎస్ కార్తికేయ కూడా నిర్మాణ బాధ్యతల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. సుమారు రూ.1300 కోట్లకు పైగా బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి స్వరాలు సమకూరుస్తుండగా, కథను విజయేంద్ర ప్రసాద్ అందిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు దేవా కట్టా సంభాషణలు రాస్తున్నారు. రాజమౌళి విజన్‌కు అనుగుణంగా అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమా తెరకెక్కుతోంది.ముఖ్యంగా ఈ చిత్రాన్ని పూర్తిగా ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. అంతర్జాతీయ స్థాయి విజువల్స్, సాంకేతిక విలువలతో రూపొందుతున్న ఈ సినిమాను పలు భారతీయ భాషలతో పాటు విదేశీ భాషల్లో కూడా విడుదల చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# గర్భిణుల ఆహారంలో చికెన్.. ఎంత వరకు మంచిది?

- ప్రోటీన్లకు మంచి మూలం
- మితంగా తీసుకుంటేనే పూర్తి ప్రయోజనం

డెస్క్, జూన్ 24, మంజీరన్యూస్:

గర్భధారణ సమయంలో మహిళలు తీసుకునే ఆహారం వారి ఆరోగ్యంతో పాటు గర్భంలోని శిశువు ఎదుగుదలపై కూడా ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో చికెన్‌ను ఆహారంలో చేర్చుకోవచ్చా? ఎంత మోతాదులో తీసుకోవాలి? అనే సందేహాలు చాలా మందిలో ఉంటాయి. వైద్య నిపుణుల ప్రకారం పరిశుభ్రంగా వండి, మితంగా తీసుకుంటే చికెన్ గర్భిణులకు మంచి పోషకాహారంగా ఉపయోగపడుతుంది. చికెన్‌లో అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్లు ఉంటాయి. గర్భధారణ సమయంలో శిశువు కండరాలు, కణజాలాలు, అవయవాల అభివృద్ధికి ప్రోటీన్లు ఎంతో అవసరం. అందువల్ల చికెన్‌ను సమతుల ఆహారంలో భాగంగా తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి.చికెన్‌లో ఇనుము, జింక్, విటమిన్ బి సమూహానికి చెందిన పోషకాలు కూడా ఉంటాయి. ఇవి రక్తకణాల ఉత్పత్తికి, శక్తి పెంపునకు, రోగనిరోధక శక్తి బలోపేతానికి సహాయపడతాయి. గర్భధారణ సమయంలో బలహీనత, అలసట తగ్గించడంలో కూడా ఉపయోగపడే అవకాశం ఉంది.అయితే చికెన్‌ను అధికంగా తీసుకోవడం మంచిది కాదు. ముఖ్యంగా నూనె ఎక్కువగా ఉండే వేపుడు పదార్థాలు, అధిక మసాలాలతో తయారుచేసిన వంటకాలు తరచూ తినడం వల్ల జీర్ణక్రియ సమస్యలు తలెత్తవచ్చు. అందువల్ల ఉడికించిన లేదా తక్కువ నూనెతో తయారు చేసిన వంటకాలకు ప్రాధాన్యం ఇవ్వడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.గర్భిణులు తీసుకునే చికెన్ పూర్తిగా ఉడికించి ఉండటం చాలా ముఖ్యం. సరిగా ఉడకని మాంసంలో ఉండే సూక్ష్మక్రిములు తల్లి, శిశువు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంటుంది. అందుకే పరిశుభ్రంగా తయారు చేసిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. కొంతమంది ఎక్కువగా చికెన్ తింటే బిడ్డ బరువు బాగా పెరుగుతుందని భావిస్తారు. అయితే శిశువు ఎదుగుదల కేవలం ఒకే ఆహార పదార్థంపై ఆధారపడదు. పాలు, గుడ్లు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు వంటి అన్ని రకాల పోషకాహారాలను సమతులంగా తీసుకోవడం అవసరం.గర్భధారణ సమయంలో తగినంత నీరు తాగడం, సమయానికి భోజనం చేయడం, వైద్యుల సూచనలు పాటించడం కూడా అంతే ముఖ్యం. ఆహారంలో ఏవైనా ప్రత్యేక మార్పులు చేసేముందు వైద్యులను సంప్రదించడం మంచిది.మొత్తంగా చూస్తే గర్భిణుల ఆహారంలో చికెన్‌కు స్థానం ఉంది. అయితే మితిమీరకుండా, పరిశుభ్రంగా, సక్రమంగా వండిన చికెన్‌ను సమతుల ఆహారంలో భాగంగా తీసుకుంటే తల్లి, శిశువు ఆరోగ్యానికి మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.



# నిమ్మరసం ఎక్కువగా తాగుతున్నారా?



డెస్క్, జూన్ 24, మంజీర న్యూస్:

నిమ్మరసం ఆరోగ్యానికి మేలు చేస్తుందనే విషయం తెలిసిందే. విటమిన్-సి సమృద్ధిగా ఉండటంతో పాటు శరీరానికి తక్షణ ఉల్లాసాన్ని అందిస్తుంది. అయితే ఏది అయినా మితంగా తీసుకున్నప్పుడే ప్రయోజనం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. నిమ్మరసాన్ని అతిగా తీసుకోవడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.నిమ్మకాయలో సహజసిద్ధంగా ఆమ్ల గుణాలు ఎక్కువగా ఉంటాయి. తరచుగా ఎక్కువ మోతాదులో నిమ్మరసం తాగితే కడుపులో ఆమ్లత్వం పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో కొందరిలో గుండెల్లో మంట, అజీర్ణం, కడుపు అసౌకర్యం వంటి సమస్యలు కనిపించవచ్చు. దంతాల ఆరోగ్యంపైనా దీని ప్రభావం ఉండొచ్చు. నిమ్మరసంలోని ఆమ్లాలు దంతాల పైపొరను క్రమంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా నిమ్మరసం తాగిన వెంటనే పళ్లు తోమడం కూడా మంచిది కాదని సూచిస్తున్నారు.కొంతమందిలో నిమ్మరసాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల గొంతు చికాకు, నోటి పూతలు వంటి సమస్యలు తలెత్తవచ్చు. సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే నిమ్మరసాన్ని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. సరైన మోతాదులో తీసుకుంటే రోగనిరోధక శక్తికి మేలు చేస్తుంది. వేసవిలో శరీరానికి తేమను అందించడంలో కూడా సహాయపడుతుంది. విటమిన్-సి కారణంగా చర్మ ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుంది.రోజుకు ఒకటి లేదా రెండు నిమ్మకాయల రసం సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. దానిని నీటిలో కలిపి తాగడం మంచిది. నేరుగా అధికంగా తీసుకోవడం కంటే పరిమితంగా వినియోగించడం ఆరోగ్యకరమైన పద్ధతి. ఆరోగ్యకరమైన ఆహారంలో నిమ్మరసానికి ప్రత్యేక స్థానం ఉన్నప్పటికీ అతిగా తీసుకోవడం మంచిది కాదు. మితంగా తీసుకుంటేనే దాని పూర్తి ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

## పాఠశాలకు వెళ్లే ముందు పిల్లలు

# ఎందుకు మారాం చేస్తారు?

- విడిపోవాలనే భయం ఒక కారణం
- ప్రేమతో అర్థం చేసుకుంటేనే పరిష్కారం

డెస్క్, జూన్ 24, మంజీరన్యూస్:

ఉదయం పాఠశాలకు వెళ్లే సమయం రాగానే కొందరు పిల్లలు ఏడవడం, మారాం చేయడం, వెళ్లనని మొండికేయడం సాధారణంగా కనిపించే విషయం. చాలా మంది తల్లిదండ్రులు దీన్ని అల్లరి లేదా మొండితనంగా భావిస్తుంటారు. అయితే బాలల మానసిక నిపుణుల ప్రకారం దీనికి అనేక మానసిక, భావోద్వేగ కారణాలు ఉండవచ్చు.చిన్న వయసు పిల్లల్లో తల్లిదండ్రుల నుంచి దూరంగా ఉండాలనే భయం ఎక్కువగా ఉంటుంది. ఇంట్లో ఎక్కువ సమయం గడిపే పిల్లలు పాఠశాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు అసురక్షిత భావనకు గురవుతారు. ఈ కారణంగా వారు ఏడవడం లేదా వెళ్లేందుకు నిరాకరించడం చేస్తారు.కొత్త పాఠశాల, కొత్త ఉపాధ్యాయులు, కొత్త స్నేహితులు కూడా పిల్లల్లో ఆందోళన కలిగించవచ్చు.



పాఠశాల వాతావరణానికి ఇంకా అలవాటు పడని పిల్లలు తమ భయాన్ని మారాం రూపంలో వ్యక్తం చేస్తుంటారు. ఇది ముఖ్యంగా మొదటిసారి పాఠశాలకు వెళ్లే పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తుంది.కొన్ని సందర్భాల్లో పాఠశాలలో ఎదురైన అనుభవాలు కూడా కారణమవుతాయి. తోటి పిల్లలతో కలవలేకపోవడం, ఉపాధ్యాయుల పట్ల భయం, చదువుపై ఒత్తిడి లేదా ఇతర చిన్న చిన్న సమస్యలు పిల్లల్లో పాఠశాలకు వెళ్లాలనే ఆసక్తిని తగ్గించవచ్చు.ఇంట్లో రాత్రిళ్లు ఆలస్యంగా నిద్రపోవడం, తగినంత విశ్రాంతి లేకపోవడం కూడా ఉదయం చిరాకుకు కారణం కావచ్చు. నిద్ర సరిగా లేకపోతే పిల్లలు అలసటగా ఉండి పాఠశాలకు వెళ్లేందుకు ఇష్టపడకపోవచ్చు. అందుకే సరైన నిద్ర చాలా ముఖ్యం.పిల్లలు మారాం చేస్తున్నప్పుడు వారిని బెదిరించడం లేదా బలవంతం చేయడం మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. అలా చేయడం వల్ల వారి భయం మరింత పెరిగే అవకాశం ఉంటుంది. బదులుగా వారి భావాలను అర్థం చేసుకుని ప్రేమగా మాట్లాడాలి.పాఠశాల గురించి సానుకూలంగా చెప్పడం, అక్కడ జరిగే సరదా కార్యక్రమాల గురించి వివరించడం, కొత్త స్నేహితులను కలిసే అవకాశం ఉందని చెప్పడం ద్వారా

పిల్లల్లో ఆసక్తిని పెంచవచ్చు. తల్లిదండ్రుల ప్రోత్సాహం వారికి ధైర్యాన్ని ఇస్తుంది. పాఠశాలకు వెళ్లే ముం దు పిల్లలు మారాం చేయడం చాలా వరకు సాధారణ దశే. అయితే ఈ సమస్య ఎక్కువ కాలం కొనసాగితే లేదా తీవ్రంగా ఉంటే బాలల మానసిక నిపుణులను సంప్రదిం చడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ప్రేమ, సహనం, ప్రోత్సాహంతో పిల్లలను పాఠశాల జీవితానికి అలవాటు చేయవచ్చని చెబుతున్నారు.



## పీరియడ్స్ సమయంలో తలనొప్పి..

# ఎందుకు వస్తుంది?

- హార్మోన్ల మార్పులే ప్రధాన కారణం
- కొన్ని జాగ్రత్తలతో ఉపశమనం సాధ్యం

డెస్క్, జూన్ 24, మంజీరన్యూస్:

పీరియడ్స్ సమయంలో చాలామంది మహిళలు కడుపు నొప్పి, నడుము నొప్పితో పాటు తలనొప్పి సమస్యను కూడా ఎదుర్కొంటుంటారు. కొందరిలో ఈ తలనొప్పి స్వల్పంగా ఉంటే, మరికొందరిలో తీవ్రంగా వేధించే పరిస్థితులు కనిపిస్తాయి. పీరియడ్స్ సమయంలో వచ్చే ఈ తలనొప్పికి ప్రధానంగా శరీరంలో జరిగే హార్మోన్ల మార్పులే కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు.మహిళల శరీరంలో నెలసరి చక్రం సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ వంటి హార్మోన్ల స్థాయిల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. ముఖ్యంగా పీరియడ్స్ ప్రారంభానికి ముందు ఈస్ట్రోజెన్ స్థాయి తగ్గడం వల్ల తలనొప్పి లేదా మైగ్రేన్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందువల్ల నెలసరి సమయంలో తలనొప్పి రావడం అసాధారణ విషయం కాదని నిపుణులు వివరిస్తున్నారు. కొంతమంది మహిళల్లో తలనొప్పితో పాటు వికారం, తల తిరగడం, వెలుతురు లేదా శబ్దం ఇబ్బందిగా అనిపించడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ముఖ్యంగా గతంలో మైగ్రేన్ సమస్య ఉన్నవారిలో పీరియడ్స్ సమయంలో ఈ లక్షణాలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది.పీరియడ్స్ సమయంలో రక్తస్రావం వల్ల కొందరిలో బలహీనత ఏర్పడుతుంది. అలాగే తగినంత నీరు తాగకపోవడం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం, నిద్రలేమి వంటి కారణాలు కూడా తలనొప్పిని పెంచవచ్చు. మానసిక ఒత్తిడి కూడా దీనికి ఒక కారణంగా మారుతుంది.ఈ సమస్య నుంచి ఉపశమనం పొందేందుకు మహిళలు తగినంత విశ్రాంతి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రోజంతా సరిపడా నీరు తాగడం, పోషకాహారం తీసుకోవడం, సమయానికి నిద్రపోవడం వంటి అలవాట్లు తలనొప్పిని తగ్గించడంలో సహాయపడవచ్చు. శరీరంలో నీటి కొరత లేకుండా చూసుకోవడం కూడా ముఖ్యమే.అధికంగా కాఫీ, టీ తీసుకోవడం కొందరిలో తలనొప్పిని పెంచే అవకాశం ఉంది. అందువల్ల పీరియడ్స్ సమయంలో వాటిని పరిమితంగా తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అలాగే తేలిక పాటి వ్యాయామం, యోగా, ధ్యానం వంటి పద్ధతులు కూడా మానసిక ప్రశాంతతను కలిగించి ఉపశమనం ఇవ్వవచ్చు. .అయితే ప్రతి నెలా తీవ్రమైన తలనొప్పి వస్తుంటే లేదా సాధారణ పనులు చేయలేనంతగా నొప్పి ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవడం అవసరం. కొన్నిసార్లు ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా కూడా తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. పీరియడ్స్ సమయంలో తలనొప్పి చాలా మంది మహిళల్లో కనిపించే సాధారణ సమస్యే అయినప్పటికీ, సరైన జీవన శైలి, పోషకాహారం, విశ్రాంతితో దానిని చాలా వరకు నియంత్రించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యంపై అవగాహనతో పాటు అవసరమైనప్పుడు వైద్య సలహా తీసుకోవడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

## తరచూ ఐబ్రో థ్రెడింగ్..

# అందానికా? అనర్థానికా?

- అధిక థ్రెడింగ్‌తో చర్మ సమస్యల ముప్పు
- జాగ్రత్తలు పాటిస్తేనే అందం సురక్షితం

డెస్క్, జూన్ 24, మంజీరన్యూస్:

ముఖ సౌందర్యంలో కనుబొమ్మలు కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే చాలా మంది మహిళలు, కొందరు పురుషులు కూడా ఐబ్రో థ్రెడింగ్‌ను క్రమం తప్పకుండా చేయించుకుంటుంటారు. అయితే తరచూ థ్రెడింగ్ చేయించుకోవడం వల్ల ఏమైనా ప్రమాదమా అనే సందేహం చాలామందిలో ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం సరైన పద్ధతిలో చేయిస్తే పెద్ద సమస్యలు ఉండకపోయినా, అధికంగా చేయించుకోవడం వల్ల కొన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది.థ్రెడింగ్ సమయంలో వెంట్రుకలను మూలాలతో సహా తొలగిస్తారు. ఈ ప్రక్రియలో చర్మంపై స్వల్ప ఒత్తిడి పడుతుంది. సున్నితమైన చర్మం ఉన్నవారిలో ఎర్రబడటం, మంట, స్వల్ప వాపు వంటి సమస్యలు కనిపించవచ్చు. సాధారణంగా ఇవి కొద్దిసేపట్లో తగ్గిపోతాయి.తరచూ థ్రెడింగ్ చేయించుకోవడం వల్ల కొందరిలో చర్మం సున్నితంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా రెండు లేదా మూడు వారాల వ్యవధిలో పదేపదే చేయించుకుంటే చర్మంపై చికాకు పెరగవచ్చు. కొన్నిసార్లు చిన్న చిన్న గాయాలు కూడా ఏర్పడవచ్చు.శుభ్రత పాటించని సౌందర్య కేంద్రాల్లో థ్రెడింగ్ చేయించుకుంటే ఇన్‌ఫెక్షన్ల ప్రమాదం కూడా ఉంటుంది. ఉపయోగించే దారాలు, చేతులు పరిశుభ్రంగా లేకపోతే చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల పరిశుభ్రమైన కేంద్రాలను మాత్రమే ఎంచుకోవడం మంచిది.మొటిమలు ఎక్కువగా ఉన్నవారు లేదా చర్మ అలర్జీలతో బాధపడేవారు థ్రెడింగ్ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. థ్రెడింగ్ వల్ల చర్మం మరింత చికాకుకు గురయ్యే అవకాశం ఉంటుంది. అవసరమైతే చర్మ వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. కొంతమంది ఐబ్రోలను చాలా సన్నగా చేయించుకోవడం అలవాటు చేసుకుంటారు. ఇలా పదేపదే వెంట్రుకలను తొలగించడం వల్ల కాలక్రమేణా వాటి పెరుగుదల తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. సహజ ఆకృతిని కాపాడుకోవడం అందానికి మరింత మేలు చేస్తుంది.



## నిర్మాణంలో ఉన్న గోదాం
# కుప్పకూలి విషాదం..

– శిథిలాల కింద డజన్ల మంది కార్మికులు

కోల్‌కతా, జూన్ 24, మంజీరన్యూస్:

పశ్చిమ బెంగాల్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఒక గోదాం కుప్పకూలిపోవడంతో అక్కడ పనిచేస్తున్న డజన్ల మంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ఘటన కోల్‌కతాలోని తరతలా ప్రాంతంలో మధ్యాహ్నం సమయంలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం, సుమారు 50 మంది కార్మికులు గోదాం నిర్మాణ పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో అకస్మాత్తుగా నిర్మాణం కూలిపోయింది. దీంతో అక్కడ ఉన్న కార్మికులు పెద్ద సంఖ్యలో శిథిలాల కింద ఇరుక్కుపోయారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఇద్దరు కార్మికులు మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక ప్రజలు సహాయక చర్యలు ప్రారంభించి శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని బయటకు తీసే ప్రయత్నం చేశారు. అనంతరం పోలీసులు, విపత్తు స్పందన బృందాలు, రక్షణ దళాలు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరం చేశాయి. ఇప్పటివరకు ఏడుగురు కార్మికులను సురక్షితంగా బయటకు తీసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వారిని బయటకు తీసేందుకు గ్యాస్ కట్టర్ల సహాయంతో భారీ బీమ్‌లను కట్ చేస్తూ రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాద స్థలంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## వచ్చే దశాబ్దానికి త్రిసూత్ర ప్రణాళిక
# ప్రకటించిన అదానీ గ్రూప్




– పని విధానాన్ని సరళతరం చేయడం, కాంట్రాక్టర్లతో కొత్త భాగస్వామ్యం
– దాదాపు 4 లక్షల మంది కార్మికుల ఆత్మగౌరవానికి పెద్దపీట
– దేశ నిర్మాణమే లక్ష్యమంటూ భవిష్యత్ విజన్‌ను వివరించిన అదానీ

న్యూఢిల్లీ, జూన్ 24,మంజీరన్యూస్ :

వచ్చే దశాబ్దంలో సంస్థ అభివృద్ధికి మార్గదర్శకంగా మూడు కీలక సూత్రాలతో కూడిన త్రిసూత్ర ప్రణాళికను అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ప్రకటించారు. దేశ నిర్మాణానికి తోడ్పడే మౌలిక సదు పాయాల అభివృద్ధి, సంస్థలో పని విధానాల సరళీకరణ, అలాగే కార్మి కుల ఆత్మగౌరవానికి పెద్దపీట వేయడం ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలుగా ఆయన వివరించారు. సంస్థలో నిర్ణయాల అమలు వేగవంతం చేయడం కోసం కార్యాలయాలు, ప్రాజెక్ట్ స్థాయిల్లో మూడు స్థాయుల నిర్మాణాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అవసరం లేని ప్రక్రియలను తగ్గించి, బాధ్యతలను స్పష్టంగా నిర్వచించడంతో పాటు పనితీరును మరింత సమర్థవంతంగా మార్చనున్నట్లు పేర్కొన్నారు. రెండవ సూత్రంగా కాంట్రాక్టర్లతో దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయ నున్నట్లు అదానీ తెలిపారు. వారిని కేవలం సేవలందించే భాగస్వా ములుగా కాకుండా దేశ నిర్మాణంలో కీలక పాత్రధారులుగా చూడనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. వారి అభివృద్ధి, లాభదా యకత, సంస్థ లక్ష్యాలతో సమన్వయం సాధించే విధంగా కొత్త భాగస్వామ్య నమూనాను అమలు చేయనున్నట్లు వివరించారు. మూడవ సూత్రంగా కార్మికుల ఆత్మగౌరవాన్ని కేంద్రంగా ఉంచిన విధానాన్ని ఆయన ప్రక టించారు. దాదాపు నాలుగు లక్షల మంది కార్మికులు సంస్థ కార్య కలాపాల్లో భాగమని, వారే అభివృద్ధి వెనుక ప్రధాన శక్తిగా నిలు స్తున్నారని అన్నారు. పరిశుభ్రమైన వసతులు, వైద్య సౌకర్యాలు, సురక్షిత పని వాతావరణం, సమయానికి వేతన చెల్లింపులు వంటి అం శాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. అదానీ ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు కూడా ఆయన వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, విద్యారంగంలో పెట్టుబడులు పెంచుతూ లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. దేశ భవిష్యత్తు నిర్మాణంలో సంస్థ పాత్ర మరింత బలపడు తుందని ఆయన పేర్కొన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో
# బేషరతుగా విలీనం చేయాలి

– టీఎంయూ డిమాండ్

హుస్నాబాద్ ప్రతినిధి, జూన్ 24, మంజీరన్యూస్ :




హుస్నాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ (ఏటీఖ) నూతన కమిటీ పరిచయ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా డిపో మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి టీఎంయూ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం.పి. రెడ్డి, రీజినల్ కార్యదర్శి ఏ.వి.ఆర్. రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే తమ యూనియన్ మొదటి ప్రాధాన్యత అని నాయకులు స్పష్టం చేశారు. ఎలాంటి ఎన్నికల నిబంధనల అడ్డంకులు లేకుండా, బేషరతుగా విలీన అపాయింట్‌మెంట్ తేదీని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. విలీన ప్రక్రియలో ఆలస్యం జరిగితే ప్రస్తుతం పదవీ విరమణ పొందుతున్న కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నెలా రిటైర్ అవుతున్న కార్మికుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, వారి ప్రయోజనాలను కాపాడేందుకు రిటైర్మెంట్ వయస్సును తక్షణమే 61 సంవత్సరాలకు పెంచాలని కోరారు. కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నూతన కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎంయూ హుస్నాబాద్ డిపో నూతన కమిటీ ప్రతినిధులు ఆర్. సుధాకర్ రెడ్డి, బి. సురేష్, రాజిరెడ్డి, ఎమ్మార్ రెడ్డి, ఎండి రెడ్డి, పి.ఎస్. గౌడ్, పవన్, రవీందర్, శైలజ, రమాదేవి, డిపో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గంగా పార్వతి
# రాజరాజేశ్వర స్వామివార్ల కళ్యాణం





– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది

రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 24,మంజీరన్యూస్:

వేములవాడ పట్టణంలోని గంగాపుత్రుల ఆధ్వర్యంలో శ్రీగంగా పార్వతి రాజరాజేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి అమ్మవార్లను పట్టు వస్త్రాలు సమర్పించి దర్శించుకుని కళ్యాణంలో పాల్గొన్నారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామి వార్ల కళ్యాణ తంతు నిర్వహించారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో భక్తులు, గంగపుత్రులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసిపోగా, భక్తి గీతాలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. గంగపుత్రులు, స్థానిక ప్రజలు, మహిళలు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం గంగమ్మ తల్లికి బోనం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ మాధవి రాజు, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ పీర్ మహమ్మద్, గంగపుత్ర సంఘం సొసైటీ అధ్యక్షులు పంపరి శంకర్, సంఘం అధ్యక్షులు కూర పరిశయ్య, పంపరి దేవయ్య, కూర దేవయ్య, గంగపుత్ర యూత్ అధ్యక్షులు కూర దేవేందర్, కూర బాలరాజు, పంపరి గోపాల్, కూర లచ్చయ్య, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ కేంద్రంలో రోగులకు తప్పని తిప్పలు

– అధికారుల పర్యవేక్షణ లోపం
– ప్రజా పాలనలో పేదలకు అందని వైద్యం
– సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేశం ఆగ్రహం

హుస్నాబాద్ ప్రతినిధి, జూన్ 24, మంజీరన్యూస్:



హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు పేదలకు అందకుండా పోతున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపీపీ గడిపె మల్లేశ్ ఆరోపించారు. ఇక్కడ రోగుల పట్ల కొందరు సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణ లోపం వల్లే డయాలసిస్ కేంద్రంలో రోగులకు సరైన సేవలు అందడం లేదని బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ 'ప్రజా పాలన'లో పేదలకు వైద్యం అందకపోవడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వంలో షుగర్, బీపీ వ్యాధిగ్రస్తుల అవసరార్థం ప్రతిష్టాత్మకంగా ఇక్కడ 5 బెడ్లతో కూడిన డయాలసిస్ సెంటర్‌ను మంజూరు చేశారని మల్లేశ్ గుర్తుచేశారు. అయితే చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన ఎల్కపెల్లి కనకరాజు అనే పేద రోగి అత్యవసర డయాలసిస్ కొరకు రాగా, ఆధార్ కార్డు అప్‌డేట్ లేదనే నెపంతో గత వారం రోజులుగా టెక్నీషియన్లు చికిత్స చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డయాలసిస్ సెంటర్‌లో టెక్నీషియన్లు అమ్మపురం ఉపేందర్, హరీష్ చెప్పిందే వేదంగా, ఆడిందే ఆటగా సాగుతోందని విమర్శించారు. ఆధార్ కార్డు అప్‌డేట్ వంటి సాంకేతిక సమస్యలు ఏవైనా ఉంటే, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రోగులకు ప్రాణదాతలుగా నిలవాలే తప్ప, చికిత్స నిరాకరించడం సరికాదని హితవు పలికారు. సుదీర్ఘ కాలంగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డి తన పర్యవేక్షణ తీరును మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని, మానవత్వంతో ఆలోచించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, జిల్లా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (డీసీహెచ్ఎస్) అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మల్లేశ్ విజ్ఞప్తి చేశారు.

# ట్రెంట్ చైర్మన్ పదవి నుంచి నోయెల్ టాటా రిటైర్మెంట్..

ముంబై, జూన్ 24, మంజీరన్యూస్:

టాటా గ్రూప్‌కు చెందిన రిటైల్ దిగ్గజం ట్రెంట్ లిమిటెడ్‌లో ఒక కీలక దశ ముగిసింది. సంస్థ చైర్మన్‌గా దాదాపు మూడు దశాబ్దాల పాటు సేవలందించిన ప్రముఖ వ్యాపారవేత్త నోయెల్ టాటా తన పదవి నుంచి తప్పుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించారు. కంపెనీ 47వ వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, ఇది తన చివరి సమావేశమని స్పష్టం చేశారు. దీంతో ట్రెంట్‌లో ఆయన సుదీర్ఘ ప్రయాణానికి ముగింపు పడింది. టాటా గ్రూప్ నిబంధనల ప్రకారం నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు 70 ఏళ్ల వయసులో పదవీ విరమణ తప్పనిసరి. ఈ ఏడాది నవంబర్‌లో నోయెల్ టాటాకు 70 ఏళ్లు నిండనున్న నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.



## ట్రెంట్ చైర్మన్ పదవి నుంచి
# నోయెల్ టాటా రిటైర్మెంట్..

ముంబై, జూన్ 24, మంజీరన్యూస్:

టాటా గ్రూప్‌కు చెందిన రిటైల్ దిగ్గజం ట్రెంట్ లిమిటెడ్‌లో ఒక కీలక దశ ముగిసింది. సంస్థ చైర్మన్‌గా దాదాపు మూడు దశాబ్దాల పాటు సేవలందించిన ప్రముఖ వ్యాపారవేత్త నోయెల్ టాటా తన పదవి నుంచి తప్పుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించారు. కంపెనీ 47వ వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, ఇది తన చివరి సమావేశమని స్పష్టం చేశారు. దీంతో ట్రెంట్‌లో ఆయన సుదీర్ఘ ప్రయాణానికి ముగింపు పడింది. టాటా గ్రూప్ నిబంధనల ప్రకారం నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు 70 ఏళ్ల వయసులో పదవీ విరమణ తప్పనిసరి. ఈ ఏడాది నవంబర్‌లో నోయెల్ టాటాకు 70 ఏళ్లు నిండనున్న నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. నోయెల్ టాటా నాయకత్వంలో ట్రెంట్ సంస్థ భారీగా విస్తరించింది. ఒకప్పుడు ఒక్క వెస్ట్‌సైడ్ స్టోర్‌తో ప్రారంభమైన ఈ సంస్థ ఇప్పుడు దేశవ్యాప్తంగా సుమారు 1200కు పైగా స్టోర్లతో రిటైల్ రంగంలో బలమైన స్థానం సంపాదించింది. జుడియో, స్టార్ వంటి బ్రాండ్ల ద్వారా ఫ్యాషన్ సూపర్‌మార్కెట్ విభాగాల్లో కంపెనీ వేగంగా ఎదిగింది. నోయెల్ టాటా 1998లో ట్రెంట్ బోర్డులో డైరెక్టర్‌గా చేరారు. 1999లో కంపెనీ తొలి మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి, భారత రిటైల్ రంగంలో కొత్త దిశను చూపించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన హయాంలో కంపెనీ ఆదాయం సుమారు రూ.19,701 కోట్లకు చేరింది. దివంగత పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాకు నోయెల్ టాటా సోదరుడు కావడం విశేషం.

Printed, Published, Owned by Md Nazeer Ahmed, Published from 5-8-124/231, Narayana Reddy colony, Sangareddy, Telangana 502001 Printed At Saketh Printers SY. No. 212, Trinetra Complex, Veerabadra Nagar, Sangareddy, Telangana 502001